




# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 20-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 112 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# భాజపా దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోంది



- రైతుల కష్టాలు కేంద్రానికి పట్టవు
- ధరల పెరుగుదలను నియంత్రించలేరు
- రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు
- దేశాన్ని కాపాడుకోవడమే మా లక్ష్యం
- కేంద్రంపై సీఎం చంద్ర నిప్పులు

కోల్‌కతా: దేశాన్ని కాపాడుకోవాలనేదే మా అందరి లక్ష్యమని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భాజపా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకుంటే విపక్షాలుగా మేం ఏకం చేయాలనుకుంటున్నామని చెప్పారు. కోల్‌కతాలో నిర్వహించిన విపక్షాల ఐక్యతా ర్యాలీలో చంద్రబాబు ప్రసంగించారు. బెంగాలీలో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్య సంగ్రామానికి పశ్చిమ్‌బంగ దశాదిశ చూపిందన్నారు. విపక్షాల ఐక్యతకు గొప్ప వేదికను ఏర్పాటు చేశారంటూ తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీని ప్రశంసించారు. విభజించు పాలించు అనే రీతిలో భాజపా దేశాన్ని పాలిస్తోందని చంద్రబాబు ఆరోపించారు. రైతుల కష్టాలు కేంద్రానికి పట్టడం లేదన్నారు. ఆర్థిక వ్యవస్థనూ కేంద్ర ప్రభుత్వం రాజకీయం చేసిందన్నారు. పెద్ద తరువాయి 2లో..

## త్వరలోనే అమరావతిలో విపక్షాల ఐక్య వేదిక

అమరావతి: బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఏకమవుతున్నాయి. జెండాలను పక్కన పెట్టి మోదీని గద్దె దించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే ఓసారి ఢిల్లీలో సమావేశమైన ప్రతిపక్ష పార్టీలు.. బీజేపీకి వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాలను మొదలు పెట్టాయి. శనివారం జరిగిన యునైటెడ్ ఇండియా ర్యాలీతో విపక్షాలన్నీ.. కోల్‌కతాలో భారీ ర్యాలీ, తరువాయి 2లో..

## కమలం బురదనుంచి

# దేశాన్ని కాపాడుకుందాం

### ఐక్యతను చాటుకున్న ప్రతిపక్షాలు .. కోల్‌కతాలో విపక్షాల ఐక్య ర్యాలీ

### కేంద్ర ప్రభుత్వంపై విమర్శల సమర శంఖం





కోల్‌కతా: పశ్చిమ్ బంగలోని కోల్‌కతా వేదికగా ప్రధాని మోదీ ప్రభుత్వంపై విపక్షాలు సమరశంఖం పూరించాయి. ఒకే వేదికపై చేరి ప్రతిపక్షాల ఐక్యతను చాటాయి.

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భాజపాయేతర పార్టీల నేతలు ఐక్య ర్యాలీకి తరలివచ్చారు. ఒక్కొక్కరిగా ప్రసంగిస్తూ భాజపా ప్రభుత్వ పాలనపై విమర్శల వర్షం కురిపించారు.

**దొంగలకు వ్యతిరేకంగా మా పోరాటం: హార్దిక్**

నేతాజీ సుభాష్ చంద్ర బోస్.. గోరో (బ్రిటీషర్ల)కు వ్యతిరేకంగా పోరాటం చేస్తే.. మేమంతా దొంగలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం అని గుజరాత్ పాటిదార్ అనామత్ ఆందోళన్ సమితి నేత హార్దిక్ పటేల్ అన్నారు. అనంతరం దళిత నేత, ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ ప్రసంగించారు. దేశం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. నాలుగున్నరేళ్ల భాజపా పాలనలో పేదలు, మైనార్టీలు, దళితులు దోపిడీకి గురవుతున్నారు తరువాయి 2లో..

## 'మహాకూటమి' దేశానికే వ్యతిరేకం

- విపక్షాలతో ఐక్యత కుదరదు
- ఎవరి వాటా వారిదే
- విపక్షాల సమరశంఖంపై మోదీ విసుర్లు



సిల్వస్సా: టీఎంసీ ఆధ్వర్యంలో కోల్‌కతాలో జరుగుతున్న విపక్షాల ఐక్య ర్యాలీపై ప్రధాన నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. 'మహాకూటమి' మోదీకి వ్యతిరేకం కాదని, దేశ ప్రజలకు వ్యతిరేకమని ఆయన అన్నారు. గుజరాత్‌లోని సిల్వస్సాలో జరిగిన ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, విపక్షల నేతలంతా సహజంగా చేతులు కలిపిన వారు కాదని, ఇప్పటికే ఎవరి వాటాలు వారు మాట్లాడుకున్నారని ఎద్దేవా చేశారు.

అవినీతిపై తాను తీసుకున్న చర్యలు కొందరికి ఆగ్రహం తెప్పించాయని, ప్రజాధనాన్ని లూటీ చేయకుండా వారిని తాను అడ్డుకోవడమే వారి ఆగ్రహానికి కారణమని అన్నారు. ఆ క్రమంలోనే వారంతా 'మహాకూటమి'గా ఏర్పడేందుకు వెంపర్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ సత్తా చూసి ప్రాంతీయ పార్టీలన్నీ నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయని, దిక్కుతోచక సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తూ, బచావ్ బచావ్ అంటూ కోల్‌కతా వేదిక నుంచి కేకలు పెడుతున్నాయని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు కట్టిస్తే, తాము కేవలం ఐదేళ్లలో 1.25 కోట్ల ఇళ్లు పేదలకు కట్టించామని మోదీ చెప్పారు.

## విశాఖ రేంజ్ డీఐజీగా పాలరాజ్



విజయనగరం: జిల్లా పోలీసు సూపరెంటెండెంట్ గుడిస పాలరాజు ఉద్యోగోన్నతిపై విశాఖ రేంజ్ బదిలీ అయ్యారు. డి.ఐ.జీ.గా ఉన్నతిని పొందారు. చాలా తక్కువ సమయంలో విజయనగరం ఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన పాలరాజు అనతి కాలం లోనే ప్రజల, అధికారుల, ప్రజాప్రతినిధుల మన్నలను పొందారు. వృద్ధమిత్రతో అనేకమందికి చేరువయ్యారు. అలాగే కళా, సాంస్కృతిక రంగాల్లో కళాకారులతో మమైకమయ్యారు. శాంతి బధ్రతల పరిరక్షణలో తనదైన శైలిలో పనిచేసి తమ శాఖ అధికారులకు ఎప్పటికప్పుడు తగిన ప్రోత్సామాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తూ వారి మధ్య ఉన్నతమైన అధికారిగా సుస్థిరస్థానం సంపాదించారు. ప్రభుత్వ పాఠశాలల దత్తత, వారికి పుస్తకాలు తదితర సామాగ్రిని అందించడం, తరువాయి 2లో..

## మానవతా దృక్పథంతో బదలీలు చేపట్టండి

### సీఎం కేసీఆర్‌కు జగన్ లేఖ



అమరావతి: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వైకాపా అధినేత, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్ లేఖ రాశారు. అంతర్ రాష్ట్ర ఉద్యోగుల బదిలీల అంశాన్ని లేఖలో ప్రస్తావించారు. ఈ బదిలీలను సత్వరమే పూర్తి చేయాలని కేసీఆర్‌ను కోరారు. మానవతా దృక్పథంతో ఆలోచించి బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పరస్పర బదిలీలపై కమిటీ సవరణ ఉత్తర్వులు విడుదల చేయాలని జగన్ తన లేఖలో కోరారు.

## జగన్ కేసులో ఏపీకి చుక్కెదురు

అమరావతి: జగన్ పై దాడి కేసులో ఏపి ప్రభుత్వానికి మరో ఎదురు దెబ్బ తగిలింది. జగన్ కేసును ఎన్ఐఏ కు అప్పగించటంతో.. వారికి కావాల్సిన సమాచారం ఇవ్వటానికి సిట్ నిరాకరించింది. దీనిపై ఎన్ఐఏ కోర్టును ఆశ్రయించగా.. వివరాలను ఇవ్వాలని ఎన్ఐఏ కోర్టు ఆదేశించింది. దీంతో.. దీని పై ఏపి ప్రభుత్వం హైకోర్టులో హౌజ్ మోషన్ దాఖలు చేసింది. కానీ, కోర్టు ఆ పిటీషన్‌కు హైకోర్టు నో చెప్పింది.. తొలి తరువాయి 2లో..






# వచ్చే ఐదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి

### ప్రత్యేక రాష్ట్రం కల సాకారమయ్యింది .. గవర్నర్ నరసింహన్



హైదరాబాద్: ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారం అయిందని గవర్నర్ నరసింహన్ అన్నారు. రెండోసారి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత తొలిసారిగా ఉభయసభలను ఉద్దేశించి ఆయన్ ప్రసంగించారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు నరసింహన్ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వం ముందుకుసాగుతోందని.. విద్యుత్ కోతలను అధిగమించి ప్రభుత్వం తొలి విజయం సాధించిందని చెప్పారు. పారిశ్రామిక, ఐటీ రంగంలో పారదర్శక విధానాలు అమలవుతున్నాయని గవర్నర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వివరించారు.

**మార్చి నాటికి మిషన్ భగీరథ పూర్తి**

జీఎస్టీ వసూళ్లలోనూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని గవర్నర్ నరసింహన్ అన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి మిషన్ భగీరథ పూర్తవుతుందని చెప్పారు.

ఇటీవలే సీతారామ ప్రాజెక్టుకు అన్ని అనుమతులు సాధించడం సంతోషదాయకమన్నారు. మిషన్ కాకతీయ ద్వారా సాగునీటితో పాటు భూగర్భ జలాలు పెరిగాయని చెప్పారు. ఒకప్పుడు విద్యుత్‌కోసం రాష్ట్రంలో ఉద్ధృతంగా ధర్నాలు జరిగేవి. 42 నెలల్లోనే 800 మెగావాట్ల సామర్థ్యంతో కేటీపీఎస్ ప్రాజెక్టు పూర్తి చేశాం. సౌరవిద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ నేడు దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. విద్యుత్ వినియోగంలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. పెరుగుతున్న విద్యుత్ వినియోగం.. అభివృద్ధికి సూచికగా నిలుస్తుంది.

**దేశానికే ఆదర్శంగా రైతుంబంధు..**

రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు పథకం ప్రవేశపెట్టడం సంతోషదాయకం. ఈ పథకాన్ని దేశంలోని ఆర్థిక వేత్తలు, వ్యవసాయ వేత్తలు ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన రైతుబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది.

ఇప్పుడు దేశంలోని చాలా రాష్ట్రాలు రైతుబంధుని అమలు చేసే దిశగా సాగుతున్నాయి. రూపాయి ఖర్చు లేకుండా రైతులకు కొత్త పాసు పుస్తకాలు అందించాం. రైతు సమస్యలపై చర్చల కోసం రైతు వేదికలను ఏర్పాటు చేస్తున్నాం. చేనేత కార్మికులను ఆదుకునేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ అవసరాల కోసం చేనేత కార్మికుల నుంచి భారీగా వస్త్రాలు కొనుగోలు చేస్తున్నాం. గద్వాలలో టెక్స్‌టైల్ హబ్ నిర్మించే యోచనలో ఉన్నాం.

**సంక్షేమ పథకాల వల్లే రెండోసారి తెరాసను ఆదరించారు**

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనుల కలలను సాకారం చేశాం. కంటి వెలుగు ద్వారా ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి తరువాయి 2లో..

# అంబరాన్ని అంటిన వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల సంబరం

అనకాపల్లి : జిల్లాలో పేరేన్నికగన్న సంబరాల్లో ఒకటైన అనకాపల్లి వేల్పులవీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక పెద్దలు పట్టణ ప్రముఖులు హాజరై అమ్మవారని దర్సించుకున్నారు. తెల్లవారుజామునుండి అమ్మవారి గుడికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయాన్ని అలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. పూలగుచ్చాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఆలయం కిట కిటలాడింది. జనసేనపార్టీ నియోజవర్గ నాయకులు కొణతాల సీతారాం, ఎంపీ అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మంత్రి గంటా శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు గుడివాడ అమర్‌నాథ్, తదితరులు గౌరీ పరమేశ్వరులను దర్సించుకున్నారు. తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. అతిధులను ఉత్సవ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి గౌరీ పరమేశ్వరుల దర్సనానికి తోడుకుని వెళ్లారు. ఆలయ లాంచనాలతో సత్కరించారు. ఈసందర్భంగా మెయిన్‌రోడ్ వేల్పుల వీధి నాల్గురోడ్ల జంక్షన్ నుండి అన్ని రోడ్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. నేలవేషాలు, అందరినీ ఆలరించాయి. రాత్రి 9 గంటల నుండి వివిధ సాంస్కృతిక స్టేజీ ప్రోగ్రాములు జరిగాయి. అర్ధరాత్రి 12 గంటలకు బాణాసంచా పెద్ద ఎత్తున వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు స్దానికులు, ఎటువంటి ఇబ్బందులు కలగ



కుండా చర్యలు చేపట్టారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. మెయిన్‌రోడ్ అద్యాత్మిక శోభ సంతరించుకుంది. ఏర్పాటు చేసిన సెట్టింగులను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందిగా మారింది. ఏదీఏమైన గౌరీ పరమేశ్వరుల ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

## చంద్రమౌళిని పరామర్శించిన ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు



మాధవధార : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న నేపధ్యంలో శనివారం ఆయనను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పరామర్శించారు. గ్రేటర్ విశాఖ...

39వవార్డు మాధవదారలోని చంద్రమౌళి స్వగృహానికి ఎమ్మెల్యే వెళ్లి మౌళి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. తిరిగి మళ్లీ యధాస్థితిలోకి వీలైనంత త్వరగా వచ్చేం దుకు ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవ ల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ పామేటి బాబ్జి, టీడీపీ నగర నాయకుడు వరప్రసాద్, బీజేపీ వార్డు అధ్యక్షుడు సనపల రామకృష్ణ, వైసీపీ వివిధ వార్డుల అధ్యక్షులు పైడి రమణ, బి.నాగు, డి.శ్రీనివాస్, రమణ తదితరులున్నారు.

## 27వవార్డులో ఇంటింటికి తెలుగుదేశం



విజయ్‌కు హారతులు ఇస్తున్న మహిళలు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని శనివారం అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలవేసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. మహిళలు విజయ్‌కు హారతులు ఇచ్చి బట్టులు పెట్టారు. ఇంటింటికి వెళ్లేటప్పుడు వార్డులో చేసిన అభివృద్ధికి సంబం ధించిన కరపత్రాలపై అందించి ఆడపడుచులకు గొడుగులను బహుకరిం చారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రూ.1 కోటి 75 లక్షలతో మున్సి పాలిటీ పనులు చేశామన్నారు.

రూ.1కోటి 29 లక్షలతో 222 లబ్దిదారులకు ఎన్.టి.ఆర్ భరోస పించన్లు, చంద్రన్న బీమా పథకం కింద 2.90 లక్షలు, 108 లబ్దిదారులకు వ్యకిగత మరుగు దొడ్లకు 16.20 లక్షలు, ఆడపడుచులకు పసుపు కుంకుమ పేరిట 43.20 లక్షలు, 7 కోట్ల 41 లక్షలతో 272 లబ్ది దారులకు ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణం, చంద్రన్న పెళ్లి కానున కింద 85 వేలు, బి.సి కార్పోరేషన్ కింద 14 లక్షలు, కాపు కార్పోరేషన్ కింద 3 లక్షలు, ఎస్సీ కార్పోరేషన్ కింద 1 లక్ష రుణాలు, కొత్తగా 45 కులాయి కనెక్షన్స్, 60 మంది లబ్దిదారులకు 6.05 లక్షల వడ్డీ లేని రుణాలు, డ్వాక్రా సంఘాల వారికి 2 కోట్ల 32 లక్షల బ్యాంక్ అనుసంధాన రుణాలు, ఎన్నడు లేని విధంగా మొత్తం 13 కోట్ల 64 లక్షల 20వేలతో 27 వ వార్డును మంత్రి అయ్యన్నపాత్రుడు అభివృద్ధి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర



యలమంచిలి : యలమంచిలి ధర్మవరం శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జతర మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఉదయం నుండి అమ్మవారికి పసుపు కుంకాలు సమర్పిం చడానికి భక్తులు బారులు తీరి ఉన్నారు. ఉత్సవ కమిటీ భక్తు లకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా అన్ని ఏర్పాటు చేసింది. భక్తులకు తాగునీరు, దర్శినం కోసం బారికేట్లు నిర్మించి, టెంట్స్‌ను ఏర్పాటు చేసింది. అమ్మవారిని దర్శించు క్నువారిలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు, జనసేన యల మంచిలి కన్వీనర్ సుందరపు విజయ్‌కుమార్ ఉన్నారు. రాత్రికి అమ్మవారి ఆలయం సమీపంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆహ్లాదం, ఆధ్యాత్మికతలమేళవింపు బుద్ధాస్క్వేర్ పార్క్

*- రూ.26 లక్షలతో బుద్ధా స్కేర్ పార్క్ ఏర్పాటు - అధికారులు, సిబ్బంది వినియోగించుకోవాలి*

*- కలెక్టర్‌ను సన్మానించిన కమిషనర్ హరినారాయణన్*

*- జిల్లా కలెక్టర్ మరియు జివియంసి ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్*





విశాఖపట్నం : బుద్ధా స్క్వేర్ పార్క్ ఆహ్లాదానికి, ఆధ్యాత్మికతల మేళవింపుగా జిల్లా కలెక్టర్ మరియు జివియంసి ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. జివియంసి ప్రాంగణంలో రూ.26 లక్షలతో బుద్దుని విగ్రహం, పార్క్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అధికారులు, సిబ్బంది, కార్యాలయ సందర్శకులు వినియోగించుకోవాలని అభిలషించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను జివియంసి కమిషనర్ హరినారాయణన్ సన్మానించారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్ మూర్తి, విజయ్‌మనోహర్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, డిసిఆర్ సోమన్నారాయణ, సిసిపి విద్యుల్లత, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యస్.ఇ వేణుగోపాల్ ఇఇలు, డి.ఇలు తదితరులు పాల్గోన్నారు.

## ఇంటింటా జనసేన సిద్ధాంతాలు ప్రచారం : జనబాట కార్యక్రమంలో అనిశెట్టి

పిఠాపురం : గొల్లప్రోలు మండలంలోని చిన్నజగ్గంపేట గ్రామంలో శనివారం జనబాట కార్యక్రమం నిర్వహించారు. జనసేన సమన్వయ కమిటీ సభ్యుడు, రిటైర్డ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిశెట్టి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జనబాట కార్యక్రమంలో గ్రామంలో వున్న ప్రతి ఇంటికి వెళ్ళి జనసేన మేనిఫెస్టోను వివరించారు. పార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసుగా ప్రకటించారని ప్రజలకు తెలిపారు. ఈ సంధర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తున్నామని, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నెలా ఉచిత గ్యాస్, రేషన్‌కు బదులుగా మహిళా ఎకౌంట్లో ప్రతి నెలా రూ.2500ల నుండి రూ.3500ల వరకు వ్యక్తిగత ఎకౌంట్లో వేయడం జరుతుందన్నారు. పిల్లలకు ఉచిత విద్య, వైద్యం మరియు వికలాంగులకు రూ.5వేల నుండి రూ.10వేల వరకు పెన్షన్, వృద్ధులకు మండలానికి ఒక వృద్ధాశ్రమం ఇంకా మరెన్నో పథకాలు ప్రజలకు వివరించారు. అలాగే జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ పై మీ అమూల్యమైన ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ఉందని, పవన్ రావాలి పాలన మారాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు బాలిపల్లి రాంబాబు, చెక్కపల్లి ధర్మరాజు, సిద్ధ నారాయణరావు, మొగిలి రాజా, తలారి శ్రీనువాసు, మాగాపు బలరాం, చిన్నజగ్గంపేట జనసైనికులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కమలం బురదనుంచి దేశాన్ని కాపాడుకుందాం

అని విమర్శలు గుప్పించారు. కేంద్రంలో మహాకూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

భాజపా వ్యూహం అదే: యశ్వంత్ సిన్హా

ప్రజాస్వామ్య పరిరక్షణకు విపక్ష పార్టీలన్నీ ఏకం కావాల్సిన అవసరముందని కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్‌సిన్హా అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, దేశంలో ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉందని దుయ్యబట్టారు. దేశాన్ని చిన్నాభిన్నం చేసి పాలించాలనేది భాజపా వ్యూహంగా కనిపిస్తోందని యశ్వంత్ వ్యాఖ్యానించారు. కశ్మీర్‌లో అల్లర్లు, కాల్పులకు కారణమెవరని ఆయన ప్రశ్నించారు. మరో కేంద్ర మాజీ మంత్రి అరుణ్‌శౌరి మాట్లాడుతూ.. భాజపా ఒంటెద్దు పోకడలకు పెద్దనోట్ల రద్దే నిదర్శనమన్నారు. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను అస్థిరం చేసేందుకు భాజపా యత్నిస్తోందని మండిపడ్డారు.

భాజపాది నియంత వైఖరి: కుమారస్వామి

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా భాజపా పాలన సాగుతోంది. ప్రజలంటే గౌరవం లేని, ప్రజల ప్రయోజనాలు పట్టని ప్రభుత్వం కేంద్రంలో ఉంది. భాజపాది నియంత వైఖరి. ఆ పార్టీ కుట్రలతో పేద రైతులు ఎంతగానో నష్టపోతున్నారు. కర్ణాటకలో రైతు రుణమాఫీని విఫలం చేయాలని భాజపా కుట్ర చేసింది. ఆ పార్టీ కార్పొరేట్లను ఒకలాగ, రైతులను ఒకలాగా చూస్తోంది అని కుమారస్వామి దుయ్యబట్టారు. భాజపా రైతులు, పేద ప్రజల కోసం ఎలాంటి పథకాలు తీసుకురావట్లేదని, అంతేగాక.. ఈ పార్టీ విధానాలతో గ్రామీణ ఆర్థికవ్యవస్థ కుప్పకూలుతోందని విమర్శించారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్‌టీ వల్ల రాష్ట్రాలకు ఆర్థిక స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆరోపించారు.

ఈవీఎంలు చోర్ మెషిన్లు: ఫరూక్ అబ్దుల్లా

ఈవీఎంలు చోర్ మెషిన్లు.. ఎన్నికలు సజావుగా జరగాలంటే తిరిగి పేపర్ బ్యాలెట్ల విధానం రావాల్సిన అవసరం ఉందని నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా అన్నారు. భాజపా ప్రభుత్వం ప్రజలను కుల, మతం పేరిట విభజించి పాలిస్తోందని ఫరూక్ ఆరోపించారు. జమ్ముకశ్మీర్‌లో ఏర్పడ్డ పరిస్థితికి భాజపానే బాధ్యత వహించాలని, నేను ముస్లింని.. కశ్మీరీని అయినా ఈ దేశంలో భాగమని అన్నారు. అంతా కలిసి పోరాడి భాజపాను ఓడించాలని అన్నారు.

భాజపా ప్రభుత్వ సంస్థలను
నాశనం చేస్తోంది: శరద్ యాదవ్

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంస్థలను నాశనం చేసిందని, ఒక్క దాన్ని కూడా వదలలేదని ర్యాలీలో పాల్గొన్న లోక్ జనశక్తి పార్టీ చీఫ్ శరద్ యాదవ్ ఆరోపించారు. దేశం ప్రమాదంలో ఉందని, రైతుల పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. ప్రతి చోటా నాశనమే కనిపిస్తోందన్నారు. జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దు దేశ పరిస్థితిని దిగజార్చాయని అన్నారు.

మోదీని గద్దె దించి..
దేశాన్ని కాపాడండి: స్టాలిన్

మతవాద పోకడల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు సాగుతున్న పోరాటమిది. భాజపాను ఓడించండి.. మోదీని గద్దె దించండి.. దేశాన్ని కాపాడండి.. ఇదే మన నినాదం. మహాకూటమి చేతిలో ఎక్కడ ఓడిపోతామోనని భాజపా భయపడుతోంది. అందుకే ప్రతిసారి విపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. మోదీకి వ్యతిరేకంగా ఎందుకు ముందుకెళ్తున్నారని చాలా మంది నన్ను ప్రశ్నించారు. మోదీ విధ్వంసకర విధానాలకు మాత్రమే నేను వ్యతిరేకం. అంతేకానీ వ్యక్తిగతంగా ఎటువంటి వ్యతిరేకం లేదు అని స్టాలిన్ పేర్కొన్నారు.

## భాజపా దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోంది

నోట్ల రద్దే అందుకు నిదర్శనమని చెప్పారు. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని చంద్రబాబు దుయ్యబట్టారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని.. ధరల పెరుగుదలను నియంత్రించడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రాల హక్కు కాలరాసి వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## త్వరలోనే అమరావతిలో విపక్షాల ఐక్య వేదిక

బహిరంగ సభతో సత్తా చాటాయి. ఇదే ఉత్సాహంతో మరో సభ ఏర్పాటు చేసేందుకు పావులు కదుపుతున్నాయి పార్టీలు.

ఈ సభలో పాల్గొన్న టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. త్వరలోనే అమరావతిలో కూడా విపక్షాల ఐక్య వేదిక సభ (యునైటెడ్ ఇండియా ర్యాలీ) ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కోల్‌కతా వేదిక నుంచే జాతీయ స్థాయి నేతలంతా సభకు రావాలని ఆహ్వానం పలికారు. నేతలు కూడా సానుకూలంగానే స్పందించారు.

బీజేపీయేతర కూటమి ప్రయత్నాలు ప్రారంభించినప్పటి నుంచి చంద్రబాబు అమరావతిలో సభను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. గతంలోనే తన మనసులో మాటను జాతీయ స్థాయి నేతలకు వివరించారు. డిసెంబర్‌లోనే సభ ఏర్పాటు చేయాలనుకున్నా.. ఐదు రాష్ట్రాల ఎన్నికల హడావిడి ఉండటంతో అది కాస్త ఆలస్యమయ్యింది. ఇప్పుడు మళ్లీ సభ ఏర్పాటుపై క్లారిటీ వచ్చింది. త్వరలోనే టీడీపీ సీనియర్లతో చర్చించి సభ ఎప్పుడు నిర్వహించాలన్నది చంద్రబాబు ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

అమరావతిలో ఏర్పాటు చేసే సభతో ధర్మపోరాట దీక్షకు ముగింపు పలకాలని చంద్రబాబు భావిస్తున్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఈ సభ ద్వారా దేశం మొత్తానికి తెలియజేయాలనుకుంటున్నారు. హోదా, విభజన హామీల అమలులో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనుకుంటున్నారు టీడీపీ అధినేత.

## విశాఖ రేంజ్ డీఐజీగా పాలరాజ్

పాత్రికేయులలో ఒకరిగా మనగలగడం, అక్రమ మద్యదుకాణాలను అరికట్టడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తక్కువ సమయంలో కేసులను చేధించడంలో తను ఎందరికో మార్గదర్శకంగా నిలిచారు. వారి బదిలీ ప్రజలకు కాస్త కష్టమనిపించినా విశాఖ రేంజ్ డిఐజిగా పదోన్నతిరావడంతో జిల్లా సంబంధాలు కొనసాగుతాయనే భావిస్తున్నారు. వీరి తండ్రి ఓబులేసప్ప, తల్లి కమలమ్మ, భార్య లావణ్య, బీ.టెక్, ఎలక్ట్రానిక్స్, చేశారు. పోలీసు అధికారిగా విధుల్లోకి చేరిన పిదప ఐపిఎస్‌గా ఉన్నతి పొందారు.

## జగన్ కేసులో ఏపీకి చుక్కెదురు

నుండి వివాదాస్పదమే.. విశాఖ విమానాశ్రయంలో జగన్‌పై దాడి జరిగిన నాటి నుండి రాజకీయంగా పలు ఆరోపణలు.. విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోడికత్తి దాడి అంటూ టిడిపి శ్రేణులు జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూనే..అది వైసిపి అభిమాని చేసిన దాడిగా చెబుతూ వస్తున్నారు. ఇక, దీనిపై జగన్ ఎటువంటి ఫిర్యాదు చేయలేదు. కోర్టులో మాత్రం రాష్ట్ర పోలీసులతో కాకుండా.. మూడో పార్టీతో విచారణ చేయించాలని కోరారు. అయితే హైకోర్టు జోక్యంతో కేంద్రం జగన్‌పై దాడి కేసును ఎన్ఐఏకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తప్పు బడుతోంది. తమ రాష్ట్ర పరిధిలో జరిగిన దాడిపై ఎన్ఐఏ ఎలా విచారణ చేస్తుందంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. కేసు విచారిస్తున్న ఎన్ఐఏకు ఈ కేసు ఇప్పటికే విచారణ చేసిన సిట్ అధికారులు వివరాలు ఇవ్వటానికి ముందుకు రాలేదు. దీంతో.. ఎన్ఐఏ తమకు కేసు వివరాలు ఇచ్చేలా ఆదేశించాలని కోరుతూ ఎన్ఐఏ కోర్టును ఆశ్రయించారు. హైకోర్టులోనూ చుక్కెదురు.. కేసు విచారణకు వచ్చిన ఎన్ఐఏకు వివరాలు అందించాలని ఎన్ఐఏ కోర్టు ఆదేశించింది. దీంతో.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై హైకోర్టులో ఛాలెంజ్ చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి అనుగుణంగా హైకోర్టులో హౌజ్ మోషన్ పిటీషన్ దాఖలు చేసింది. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థను తప్పించాలని కోరింది. అయితే, కోర్టు ఈ పిటిషన్‌ను అంత అత్యవసరంగా విచారించవలసిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. హత్యయత్నం జరిగిన చోటు కేంద్రం పరిధిలో ఉందని చంద్రబాబు మాట్లాడారని, ఇప్పుడేమో కుట్ర ఎక్కడ భయటపడుతుందోనని, ఎన్ఐఏ విచారణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో నిజాన్ని బయటకు రాకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జగన్ తరపు న్యాయవాదులు చెబుతున్నారు. దీంతో..రానున్న రోజుల్లో ఈ కేసు వ్యవహారం ఎటువంటి మలుపులు తిరుగుతుందో చూడాలి..

## ప్రత్యేక రాష్ట్రం కల సాకారమయ్యింది

కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నాం. పరిపాలన, శాంతిభద్రతల విషయంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా జోన్ల సంఖ్య, రిజర్వేషన్లను పెంచాం. ప్రభుత్వ పారదర్శకత వల్ల రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఇప్పటికే కొత్తగా 4వేల పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశాం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐటీ పరిశ్రమలు హైదరాబాద్‌కు తరలి వచ్చాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్లే ప్రజలు రెండోసారి తెరాసను ఆదరించారు. అన్నిరకాల పింఛన్లను త్వరలోనే రెండింతలు చేస్తున్నాం. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఐకేపీ మహిళలకు అప్పగిస్తాం. బంగారు తెలంగాణ దిశగా ప్రభుత్వం పునరంకితం అవుతుందని గవర్నర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం అనంతరం ఉభయసభలు రేపటికి వాయిదా పడ్డాయి.

# సొంత నిధులతో కుట్టుమిషన్ల పంపిణీ

- నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా
- పోర్టు సహకారంతో త్వరలో మరిన్ని శిక్షణా తరగతులు
- జీవనోపాధి పరికరాల పంపిణీకి ఫిబ్రవరిలో శ్రీకారం
- దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం: నిరుపేద కుటుంబాల జీవనోపాధికి తన సొంత నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ చేసినట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలో కొబ్బరితోట, యాతపేటలకు చెందిన 11 మంది మహిళలు కుట్టుపనిలో శిక్షణ పొంది ఉపాధి లేక జీవనం కోల్పోతున్నామని బాధతో ఎమ్మెల్యేను కలవగా వారందరికి తన సొంత నిధులతో కుట్టుమిషన్లు కొని పంపిణీ చేసి వారి జీవనానికి భరోసా కల్పించారు. ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వారినుద్దేశించి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యం పెంచుకుని రాణించాలని సూచించారు. త్వరలో పోర్టు సహకారంతో దక్షిణంలోని నిరుపేద మహిళలకు కుట్టురంగంలో శిక్షణ ఇప్పించి త్వరలో వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అవసరమైన పరికరాలు, కుట్టుమిషన్లు పంపిణీ చేసేందుకు ఫిబ్రవరిలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో దాసన సత్యనారాయణ, కారె రాజేశ్వరరావు, అయితా మాణిక్యం, ఈశ్వరరావు, రాంకుమార్, అప్పన్న, బాపూ ఆనంద్, లక్ష్మీ శివప్రసాద్, జప్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి తెదేపా కట్టుబడి ఉంది

**భీమిలిలో బీమా పంపిణీ .. మృతుని నామినీకి చంద్రన్న బీమా అందజేత**

**టీడీపీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు**



భీమునిపట్నం: భీమిలి డివిజన్ పరిధిలో ఇటీవల మరణించిన షేక్ సీరజ్ (55)కి రాష్ట్ర ప్రభుత్వం నుండి చంద్రన్న బీమా పథకం ద్వారా 5 లక్షల రూపాయలు మంజూరు అయింది. ఇతని భార్య మరియు నామినీ అయినటువంటి షేక్ రజియా బేగంకి ముందస్తుగా రూ.5,000/-లు తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, చంద్రన్న బీమా మిత్ర పోతిన వెంకట లక్ష్మిలు అందజేసారు. మిగిలిన రూ.4,95,000/లు రూపాయలు నామినీ బ్యాంకు ఖాతాలో 15 రోజులలో జమ అవుతాయని నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా భీమిలి టి.డి.పి. డివిజన్ అధ్యక్షుడు గంటానూకరాజు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిడుతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గీతం న్యాయ కళాశాల డైరక్టర్‌గా అనితారావు



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ లా నూతన డైరక్టర్‌గా ప్రముఖ న్యాయ విద్యా నిపుణురాలు ప్రొఫెసర్ ఆర్. అనితారావు నియమితులయ్యారు. న్యాయ విద్యారంగంలో దాదాపు 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గల ప్రొఫెసర్ అనితారావు అంతర్జాతీయ న్యాయ చట్టాలు, కుటుంబ చట్టాలలో సిద్ధహస్తులుగా పేరుపొందారు. మేధో హక్కులపై జెనీవాలోని వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ ద్వారా శిక్షణ పొందిన ప్రొఫెసర్ అనితారావు పలు పారిశ్రామిక సంస్థలకు కన్సల్టెన్సీ సేవలు అందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, గీతం, సంజీవయ్య నేషనల్ లా యునివర్సిటీలతో పాటు తమిళనాడు, న్యూఢిల్లీలలోని పలు ప్రముఖ విద్యాసంస్థలలో వివిధ ఉన్నత స్థానాలలో పనిచేశారు.

కాగా శనివారం గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అనితారావును గీతం ఇన్‌చార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తదితరులు అభినందించారు.

## న్యూఢిల్లీలో జరిగిన శిక్షణా తరగతిలో ఎం.పి.పి యరబాల



భీమునిపట్నం: ఈ నెల 18, 19 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతున్న ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎపి సంస్థ నిర్వహిస్తున్న మహిళా ప్రతినిధుల శిక్షణా తరగతులలో భీమిలి ఎం.పీ.పీ. యరబాల కృష్ణవేణి పాల్గొన్నారు. పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి శాఖ మండల స్థాయిలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పంచాయతీరాజ్ చట్టం తదితర అంశాలలో శిక్షణ జరిగిందని తెలిపారు.

## *బలిజిపాలెంలో వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ*



రోలుగుంట : మండలంలోని గుండుబాడు పంచాయతీ బలిజిపాలెం గ్రామంలో యువకులు అందరూ కలిసి వివేకానందస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం శ్రీరామకృష్ణమిషన్ మిషన్ శ్రీహరి కృపానందమహారాజ్ విచ్చేసి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. వివేకానంద ఆశయ సాధనకు యువకులంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్సిటీ వీసీకి అభినందనల వెల్లువ

**సత్కరించిన వర్సిటీ ఉన్నతాధికారులు**



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఎన్‌సిసి కల్నల్ హోదా లభించిన సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య జి. నాగేశ్వర రావును సత్కరించారు. శనివారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు పుష్పగుచ్ఛం అందజేసి వీసీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రామ మోహన రావు, ఆచార్య పేరి శ్రీనివాస రావు, టి.వినోద రావు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకట రావు, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, కంప్యూటర్ సెంటర్ డీన్ ఆచార్య కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు. కల్నల్ హోదా పొందిన సందర్భంగా వీసీని అధికారులు అభినందించి, శుభాకాంక్షలు అందజేశారు.

# రెడ్ క్రాస్ సంస్థకు వి ఏం ఆర్ డి ఏ రూ. 10 లక్షల విరాళం



విశాఖపట్నం: రెడ్ క్రాస్ సంస్థకు వి ఏం ఆర్ డి ఏ ద్వారా 10 లక్షల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ బసంత్ కుమార్ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్‌కు శనివారం తన చాంబర్‌లో అందజేశారు . ఈ నెల 9న ఆంధ్ర యూనివర్సిటి కన్వొకేషన్ హాల్ నందు రెడ్ క్రాస్ నిర్వహించిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్ ఈ.ఎస్.ఎల్ నరసింహన్ మాట్లాడుతూ వి ఏం ఆర్ డి ఏ నుండి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని చేయాలని కోరారు. గవర్నర్ పిలుపు మేరకు అదే కార్యక్రమంలో ఉన్న బసంత్ కుమార్ స్పందిస్తూ వి ఏం ఆర్ డి ఏ నుండి 10 లక్షల రూపాయలను విరాళంగా అందజేయనున్నట్లు ప్రకటించారు.

ఈ నేపథ్యంలో రూ. 10 లక్షలను గ్రీనరీ అభివృద్ధి, వృద్ధాశ్రమం నిర్వహణకు, ఇతర సేవా కార్యక్రమాలకు వినిఉయోగించే ఉద్దేశ్యంతో చెక్కును అందజేశారు.

## *దాడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు*

రోలుగుంట : గ్రామానికి చెందిన పలు గుజ్జుల సురేష్‌ను ముగ్గురు వ్యక్తులు పాత కక్షతో దారి కాసి రెండు రోజుల క్రితం దాడి చేసి గాయపరిచారు. ఈ విషయాన్ని బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్పై హరికృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని విలేకరులకు చెప్పారు.

## *34వ రోజుకు చేరిన సహకార ఉద్యోగుల సమ్మె*

యలమంచిలి రూరల్ : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోరుతూ యలమంచిలి డిసిసిబి బ్రాంచి కార్యాలయం వద్ద సహకార సంఘ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 34వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాయితీ పశువుల లబ్ధిదారులకు ఇన్సూరెన్స్ వస్తుంది

**పశువైద్యాధికారి రాజేష్**

కొయ్యూరు : అనుకూల వాతావరణం లేకనే కొయ్యూరులో రాయితీపై సరఫరా చేసిన కర్ణాటక ఆవు మరణించిందని రాజేంద్రపాలెం పశువైద్యాధికారి కె.రాజేష్ తెలిపారు. కొయ్యూరులో మెట్టడం సావిత్రికి రాయితీపై అందజేసిన ఆవు మృతి చెందటంతో రాజేంద్రపాలెం పశువైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన ఆవుకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. అందువల్ల లబ్ధిదారునికి ఏవిధమైన నష్టం ఉండదన్నారు. లబ్ధిదారుడికి ఇన్సూరెన్స్ రూ.53వేల జమ అవుతుందన్నారు.

## అన్ని గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి

**ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీకళ**



గొలుగొండ : అన్ని గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ అన్నారు. శనివారం ఆమె గొలుగొండ విలేకరులతో మాట్లాడారు. మండలంలో వడపర్తి, జమ్మవరం, గుండుపాల, జిల్లేడు పూడి, పుత్తడిగైరంపేట, పేట మాలపల్లి గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న భవనాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు మంత్రి అయ్యన్నపాత్రుడుతో చర్చించినట్లు తెలిపారు. అలాగే అమ్మపేట, కొత్తమల్లంపేట, గొలుగొండ గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి అయిన భవనాలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి పాల్గొన్నారు.



**ఈనెల 22వతేదీ నుండి 27 వరకు 'పాట ముందు పద్యం-తెలుగుతల్లికి నైవేద్యం' కార్యక్రమం పేరిట సంగీత కార్యక్రమ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు.**

# 22న నర్సీపట్నం శ్రీసుబ్రహ్మణ్యేశ్వర యాగం

నర్సీపట్నం : ఈ నెల 22న నర్సీపట్నం జాలుమూరి బంగార్రాజు థియేటర్ గ్రౌండ్ వద్ద షడార్చనా సహిత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర యాగం నిర్వహించనున్నారు

. శ్రీవల్లీదేవాసేనా సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి షడార్చనా సహిత కళ్యాణ మహోత్సవంను వైదిక బ్రాహ్మణ పురోహిత, అర్చక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో జరపనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా రాహుకేతు, కాలసర్ప(నాగ) దోష నివారణ, కుజదోష నివారణ(వివాహ, సంతాన, విద్య, ఉద్యోగ, వ్యాపార, సంబంధిత ఆటంక నివారణార్థం) భక్తుల వారి గోత్రనామములలో వారి స్వహస్తములో శాస్త్రోక్తంగా జరిపించుటకు సంకల్పించామన్నారు. లోక కళ్యాణార్థం శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరపనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగునన్నారు. మరెన్ని వివరాలకు 9704552925, 9652624856 నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## బి.సి.సెల్ ఇంఛార్జిగా గంగా మహేష్



విశాఖపట్నం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ బి.సి.సెల్ ఇంఛార్జిగా బొడ్డేటి గంగా మహేష్ నియమితులయినారు. ఈ సందర్భంగా గంగా మహేష్ సీతమ్మదార లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో సమన్వయకర్త కె.కె.రాజు కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజికవర్గలో గల వార్డు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ సైనుకుల్లా పని చేయాలని కోరారు.

## *చురుగ్గా గొల్లలపాలెం రోడ్డు పనులు*

రావికమతం : మండలంలోని గొల్లలపాలెంలో తారురోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. బిఎన్ రోడ్డు నుంచి గొల్లలపాలెం మీదుగా మేడివాడ వరకూ ఉన్న నాలుగు కిలో మీటర్ల వరకు రోడ్డు నిర్మాణం పూర్తయితే గొల్లలపాలెం గ్రామస్థులు మండల కేంద్రానికి సునాయాసంగా రాకపోకలు సాగిస్తారు. గతంలో ఇక్కడ మట్టి రోడ్డు ఉండటంతో వర్షాల సమయంలో అనేక ఇబ్బందులు పడేవారు.

ఈ విషయాన్ని మరుపాక ఎంపిటిసి జెర్రి పోతుల రాంబాబు, ఎంపిపి దంగేటి రామకృష్ణ, జెడ్పీటీసీ రాజాన శ్రీవాణి, టీడీపీ మండల అధ్యక్షులు రాజాన కొండ నాయుడు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన స్పందించి తారురోడ్డు నిర్మాణానికి నాబార్డు నుంచి రూ.90లక్షల నిధులు మంజూరు చేయిం చారు.దీంతో ఈ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# తల్లిలేని పసిపాపకు ఆర్థిక సాయం



నర్సీపట్నం : తల్లి లేని పసిపాపకు రూ.20వేల ఆర్థికసహాయాన్ని నర్సీపట్నం శ్రీరామాంజనేయ బట్టల షాపు యాజమాని రాంబాబు శనివారం అందజేశారు. నర్సీపట్నం రెల్లివీధిలో నివసిస్తున్న తండ్రి నరేష్, తల్లి స్రవంతిల ఏకైక కుమార్తె అఖిలశ్రీ. అఖిలశ్రీ తల్లి స్రవంతి అకస్మాత్తుగా మృతి చెందటంతో ఒంటరైన పాపకి చదువు నిమిత్తం రాంబాబు రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ చిన్నతనంలోనే తల్లి చనిపోవడం బాధాకరమన్నారు. పాపకి ఏదో సాయం చేయాలని తపనతో ఈ ఆర్థిక సాయంను అఖిలశ్రీ తాత బాలచందర్‌రావుకి అందజేయడం జరిగిందన్నారు. తాత బాలచందరరావు మాట్లాడుతూ పాప ఒంటరిదని తెలుసుకుని బట్టల షాపు రాంబాబు సాయం చేయడం ఆనందకరమన్నారు. ఈ రూ.20వేలను పాప పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేస్తామని, రాంబాబుకి ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



కొయ్యూరు : ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రెట్టింపు చేసినందుకుగాను పింఛన్ లబ్ధి దారులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండలంలోని రత్నంపేటలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పింఛన్లను రెట్టింపు చేసిన చంద్రబాబు బాగుండాలని పాలాభిషేకం చేశారు.

# సకాలంలో రుణాలు చెల్లించి ప్రభుత్వ రాయితీ పొందండి



నాతవరం : సకాలంలో రుణాలు చెల్లించి లబ్ధిదారులు ప్రభుత్వ రాయితీని పొందాలని నాతవరం గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ భరణికుమార్ తెలిపారు. శనివారం మాధవనగరం గ్రామంలో ఖాతాదారులు, ప్రభుత్వం ద్వారా రుణాలు తీసుకున్న లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా బిసి, ఎస్టీ స్వయం ఉపాధి రుణాలు పొందిన లబ్ధిదారులు సకాలంలో వడ్డీ చెల్లించకపోవడం వల్ల అవి ఖాతాదారులకు భారమౌతున్నాయని చెప్పారు. అలా రుణాలు పొందిన లబ్ధిదారులు ఒకేసారి మొత్తం చెల్లించినట్లు అయితే రాయితీ ఇస్తామని చెప్పారు. దీన్ని రుణాలు పొందిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బాలాజీ, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఫెడరల్ స్ఫూర్తి

టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇటీవల వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహ న్‌రెడ్డితో జరిపిన సమావేశం పలువిధాలుగా ప్రాధాన్యం గలది. ఫెడరల్ ఫ్రంట్ ప్రయత్నం దేశ రాజకీయ స్వరూపాన్ని సమూలంగా మార్చే మహత్తర ప్రయోగం. ఇదే జరిగితే రాష్ట్రాలకు అధికారాలు పెరిగి దేశ పరిపాలనా స్వభావమే మారిపోతుంది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఎంపీలు పార్లమెంట్‌లో సమన్వయంతో వ్యవహరిస్తే బలమైన జట్టుగా ఏర్పడి తమ డిమాండ్లను సులభంగా సాధించుకోవచ్చు. ప్రతిదానికి కేంద్రాన్ని బతిమాలుకోవలసిన దుస్థితి ఉండదు. తెలంగాణ, ఏపీలలోని రాజకీయపక్షాల మధ్య సత్సంబంధాలు నెలకొంటే రెండు రాష్ట్రాలను వేధిస్తున్న అనేక సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు. నిజానికి ఈ సమస్యలన్నీ రాజకీయ నాయకులు స్వార్థం కోసం సృష్టించినవి. నాయకులు విజ్ఞతతో వ్యవహరిస్తే ప్రజలు హర్షిస్తారు. కేటీఆర్, జగన్ భేటీ వల్ల ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం లేదు. అయినా ఈ భేటీపై టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన అనుచరగణాలు కొంపలు మునిగిపోయినట్టు గగ్గోలు పెట్టడం విచిత్రంగా ఉన్నది. ఈ ఇరువురు యువనాయకుల భేటీ ఇంతకాలం చంద్రబాబు అనుసరించిన కుత్సిత రాజకీయాలకు భిన్నంగా ఉండటం వల్లనే ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. ఎన్నిక లు సమీపించినప్పుడు, బాబ్లీ ప్రాజెక్టు దగ్గరకు పోయి చొక్కా చింపుకొని ప్రజలను రెచ్చగొట్టాలనుకోవడం చంద్రబాబు తరహా రాజకీయం. గోదావరి నదిపై ప్రాజెక్టులకు సంబంధించి ముం బై వెళ్ళి మహారాష్ట్ర ప్రభుత్వంతో సామరస్యపూర్వకంగా చర్చించి ఒప్పందం కుదుర్చుకోవడం కేసీఆర్ తరహా రాజనీతి. ఈ దృక్కోణంలో తేడానే కేటీఆర్-జగన్ భేటీపై చంద్రబాబు చిందులు వేయడానికి కారణం. ఫెడరల్ ఫ్రంట్ ప్రయత్నాలు ఇప్పటికే ఫలితాన్నిచ్చాయనేది జాతీయ రాజకీయాలను గమనించేవారికి ఎవరికైనా అర్థమవుతుంది. కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ నిర్మాణానికి ప్రయత్నించేనాటికి ఏదో జాతీయపార్టీని ఆలంబన చేసుకొని నిలబడాలనే దుర్బల మనస్తత్వం ప్రాంతీయ పార్టీలకు ఉండేది. లోక్‌సభ ఎన్నికల్లో ఏ జాతీయపార్టీకి మెజార్టీ రానప్పటికీ రెండింటిలో ఏదో ఒకదానిని భుజాన మోయడం తప్ప గత్యంతరం లేదనే అభిప్రాయం పాతుకపోయి ఉన్నది. ఏదో ఒక జాతీయపార్టీతో అవగాహన కుదుర్చుకొని, యూపీఏలో లేదా ఎన్డీయేలో చేరడం వరకు మాత్రమే ప్రాంతీయపార్టీల నాయకులు ఆలోచించేవారు. కేసీఆర్ ముందుకు వచ్చేవరకు ఈ చట్రం నుంచి ప్రాంతీయ నాయకు లు బయటపడలేదు. ప్రాంతీయ పార్టీల బలహీన త జాతీయపార్టీలకు పెద్దరికాన్ని ఇచ్చింది. ఆయా జాతీయపార్టీల నాయకులు ప్రాంతీయ పార్టీల అధినేతలతో నయా జమీందారుల్లా అహంకార పూరితంగా వ్యహరించిన సందర్భాలూ ఉన్నాయి. కేంద్రంతో సఖ్యత లేకపోతే నిధులు రావని, కేసు లు పెట్టి బ్లాక్‌మెయిల్ చేస్తాయని, రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోస్తాయని భయాందోళనలు ఉండేవి. ఏదో ఒక జాతీయపార్టీని పట్టుకొని యాల్లాడాలనే పాతకాలపు మనో దౌర్బల్యంతోనే టీడీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బీజేపీని మోసినంత కాలం మోసి, ఇప్పుడు యూపీఏ పల్లకీని మోస్తున్నాడు. కాంగ్రెస్ కూటమిలో కొనసాగుతూ అందుకు అనుగుణంగా వివిధ పార్టీల నాయకులను వెళ్ళి కలుసుకున్నాడు. ఫెడరల్ స్ఫూర్తితో సాగుతున్న యత్నాలను హర్షించాలనే సోయి కూడా కలుగడం లేదు. కేసీఆర్ ప్రతిపాదన కార్యరూపం దాల్చకముందే విజయ సౌరభాన్ని వెదజల్లుతున్నది. కేసీఆర్ యత్నాల వల్ల ప్రాంతీయపార్టీల నాయకుల్లో ధీమా పెరిగింది. దీంతో జాతీయపార్టీలు బావురుమంటూ ప్రాంతీయ పార్టీల చుట్టూ తిరుగడం మొదలైంది రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఉండాలనే సైద్ధాంతిక పునాది ఉండటం వల్ల దాదాపు ప్రాంతీయ పార్టీలన్నీ ఈ కొత్త ప్రయత్నాలకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. ప్రాంతీయపార్టీల మధ్య సంఘీభావం పెరిగింది. ఈ క్రమంలోనే ఏపీలో బలమైన పార్టీ అయిన వైఎస్సార్సీపీతో చర్చలు సాగిస్తున్నారు. దేశ రాజకీయాలు సమూల మార్పులకు లోనవుతున్న చారిత్రక పరిణామంలో తెలంగాణ, ఆం ధ్ర ప్రజలు భాగస్వాములు కావడం సంతోషకరం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం స్వపరిపాలన కోసమే తప్ప తమకు వ్యతిరేకం కాదనేది ఆంధ్ర ప్రజలకు ఇప్పటికే స్పష్టమైంది. తెలంగాణ ఉద్యమ విలువలు ఆంధ్ర ప్రజలు కూడా తమ రాష్ట్ర రాజకీయాలను కొత్త కోణంలో చూస్తున్నారు. ఇప్పుడు ఏకంగా వైఎస్సార్సీపీ చర్చలు కూడా జరుపు తుండటంతో పాతకాలపు రోత రాజకీయాలకు అలవాటుపడిన చంద్రబాబుకు ఒంటినిండా జెర్రులు పాకినట్టుగా ఉన్నది.

## ఇంధన పైప్‌లైన్ పేలి 20 మంది మృతి



మెక్సికో సిటీ: మెక్సికోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంధన పైప్‌లైన్ పేలి 20 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 54 మందికిపైగా గాయపడ్డారు. పైప్లైన్ లీకవడంతో ఇంధనాన్ని తెచ్చుకునేందుకు సమీపవాసులు అక్కడకు వెళ్లారు. అదే సమయంలో పేలుడు సంభవించి పలువురు సజీవదహనమయ్యారు.

మెక్సికో సిటీలోని త్లాహులిల్‌పాన్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారుల కథనం ప్రకారం.. ఈ ప్రాంతంలోని పెట్రో దొంగలు పైప్‌లైన్‌ను పగలగొట్టారు. పైప్‌లైన్ లీకవుతున్న సమాచారం తెలియగానే స్థానికులు ఇంధనాన్ని తెచ్చుకునేందుకు అక్కడకు వెళ్లారు. బకెట్లు, క్యాన్లలో ఇంధనాన్ని నింపుకున్నారు. అయితే దురదృష్టవశాత్తు అదే సమయంలో పైప్‌లైన్ పేలడంతో పెను ప్రమాదం జరిగింది.

ఈ ఘటనలో 20 మంది సజీవదహనమయ్యారు. మరో 54 మంది కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు హిడాల్గో స్టేట్ గవర్నర్ ఒమర్ ఫయద్ తెలిపారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు.

మెక్సికోలో ఇంధన చోరీలు తరచూ జరుగుతుంటాయి. ఘటన జరిగిన ప్రాంతంలోనూ ఇంధన చోరీ కోసం దొంగలు పైప్‌లైన్ పగలగొట్టినట్లు అధికారులకు ముందుగానే తెలుసని కొన్ని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే దాన్ని సరిచేయకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకొన్నట్లు తెలుస్తోంది.

## అవినీతి నేతలంతా ఏకమయ్యారు..

### విమర్శించిన బాబుల్ సుప్రియో



కోల్‌కతా: అవినీతి నేతలంతా ఏకమయ్యారని కేంద్ర మంత్రి, భాజపా నేత బాబుల్ సుప్రియో ఐక్యతా ర్యాలీపై విమర్శలు చేశారు. అంతా ఒకచోట చేరి కపట బుద్ధిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. పశ్చిమ్‌బంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో ఈరోజు కోల్‌కతాలో యునైటెడ్ ఇండియా ర్యాలీ పేరుతో భారీ ర్యాలీ జరుగుతోంది. భాజపాకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా వివిధ పార్టీల నేతలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. దాదాపు 20 మంది ముఖ్య నేతలు ఒకే వేదికపై వచ్చారు. ఈ నేపథ్యంలో భాజపా ఈ ర్యాలీపై విమర్శలు గుప్పిస్తోంది.

ర్యాలీలకు పిలుపునివ్వడానికి బదులుగా వాళ్లు భారత దేశాన్ని మరింత ఉత్తమంగా తయారు చేయడానికి పిలుపునివ్వాల్సింది అని సుప్రియో ట్వీట్ చేశారు. ట్రాఫిక్‌ను స్తంభింపజేసి, సాధారణ ప్రజలను తృణమూల్ పార్టీ ఇబ్బందులు పెడుతోందని.. దానికి బదులుగా దేశం కోసం కొన్ని అర్థవంతమైన నిర్ణయాలు తీసుకుంటే బాగుండేదని అన్నారు. పార్టీలు స్వప్రయోజనాల కోసం కలుస్తున్నాయని, ఇది అపవిత్రమైన పొత్తు అని సుప్రియో ట్వీట్‌లో పేర్కొన్నారు. భాజపా రథ యాత్ర విషయంలోనూ ఇటీవల బాబుల్ సుప్రియోకు, మమతా ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం జరిగింది.

యునైటెడ్ ఇండియా ర్యాలీలో కాంగ్రెస్ నేత మల్లికార్జునఖర్గే, మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక సీఎం కుమారస్వామి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా, శరద్ యాదవ్, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ సహా దాదాపు 20 మంది జాతీయ నాయకులు పాల్గొన్నారు.

## మోదీకి ఇక నిద్రలేని రాత్రులే : తేజస్వి



కోల్‌కతా: దేశాన్ని కాపాడేందుకు విపక్షాలన్నీ ఏకమయ్యాయని ఆర్‌జేడీ నేత, లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వి యాదవ్ అన్నారు. టీఎంసీ సారథ్యంలో బ్రిగేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన విపక్షాల ఐక్య ర్యాలీలో తేజస్వి మాట్లాడుతూ, విపక్షాల ఐక్య కూటమి సమావేశం తర్వాత ఇక మోదీకి అన్నీ నిద్రలేని రాత్రులేనని నిశిత విమర్శలు చేశారు.

భిన్నత్వంలో ఐక్యతే 'మహాకూటమి' అని చెప్పారు. మహాకూటమి నేతలంతా కలిసికట్టుగా ఇండియాను ముందుకు తీసుకువెళ్తాయని చెప్పారు. 'ఇక మోదీకన్నీ నిద్రలేని రాత్రులే. ఈడీ, సీబీఐలు బీజేపీకి సంకీర్ణ భాగస్వాములు. వారంతా కలిసీ కుట్ర పన్ని సీబీఐ సాయంతో నా తండ్రిని జైలుకు పంపారు' అని తేజస్వి ఆరోపించారు. మోదీ ఓ అబద్ధాల ఫ్యాక్టరీ అని, అబద్ధాల పంపిణీదారు అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీని సమష్టిగా ఎదుర్కోవలసిన అవసరం ఉందన్నారు. బెంగాల్ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు మోదీ ఇక్కడకు వస్తున్నారని తెలిసిందని, ఆయనను నమ్మవద్దని ప్రజలను కోరారు. బీజేపీ పట్ల బెంగాల్‌లోని బీహారీలంతా అప్రమత్తంగా ఉండాలని, మోదీపై ప్రతీకారం తీర్చుకోవాలని అని తేజస్వి పిలుపునిచ్చారు.

## మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

శాన్‌ఫ్రాన్సిస్కో: టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన చేసింది. విండోస్ 10 స్మార్ట్‌ఫోన్లకు ఇక తమ సపోర్ట్ ఉండదని, కాబట్టి యూజర్లు ఆండ్రాయిడ్‌కు కానీ, లేదంటే ఐవోస్‌లకు కానీ మారిపోవాలని సూచించింది. డిసెంబరు 10 తర్వాత విండోస్ 10 ఫోన్లకు సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేసినట్టు తెలిపింది. మైక్రోసాఫ్ట్‌కు చెందిన వర్చువల్ అసిస్టెంట్ కోర్టానా ఇకపై అమెజాన్ అలెగ్జాకు కానీ, గూగుల్ అసిస్టెంట్‌కు కానీ నేరుగా ఎటువంటి పోటీ కాదని మైక్రోసాఫ్ట్ తెలిపింది. మైక్రోసాఫ్ట్ మొబైల్ సపోర్ట్ ఆగిపోతుందన్న ఉద్దేశంతో 2017లో న్యూయార్క్ సిటీ పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఎన్‌వైపీడీ) ఏకంగా 36 వేల విండోస్ ఫోన్లను స్క్రాప్ కింద పడేసినట్టు అప్పట్లో వార్తలొచ్చాయి.

## సమకవి సమయం

### కన్న ఋణం-పరమ భాగ్యం

ప్రపంచమంటే... పూజ్యమం
పదిలం, పదిలం, పదిలం
ప్రపంచ మంటే... జీవులు
పదిలం, పదిలం, పదిలం.
బిడ్డ కలిగితే... సెగను కాపుతు
ఉగ్గును కుడిపి... ముద్దులొలుకుతు
చనుబాలును పెట్టి... బుజ్జి నెరుముతు
లాలల పాడి... బొద్దుగ ముద్దు.
కానుపు యిచ్చే తల్లి...
కాసిన ఋణమే ప్రేమ
తల్లి, తండ్రి ప్రేమ...
ఇంత పెంచితే...? ఎంతవరకు బంధం
అంతవారికి... ఎంతవరకు సొంతం
ముసలితనముకూ... చెయ్యూత లేనిదారి
దాతలు పెట్టే... నీడ పట్టుమాది.
కడసారి చూపుకు... కన్నబిడ్డలేరి
ఋణము తీర్చుకున్న... మోసునోళ్ళు వేరె
ప్రపంచమంతా... ఏమి యీలాగుందా?
కొంతవరకు మాత్రమే... ఔనంటుందా?
మరి, కొంతమట్టుగా... కాదంటుందా?
మనసు మరుపులేక రక్తసొరుసుమాది
కన్నవారి సేవే - పరమ భాగ్యమంది
ఎంతమట్టుగా - పుణ్యమంటుంది?
సమాజమా... ఇలా... అలా....గుంది.

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : చతుర్ధశి ప.1.53; ఆర్ద్ర ఉ.7.42; పునర్వసు రా.తె.6.15; రా.వ.6.58ల 8.28.

ఆదివారం 20-01-2019

**మేషం** : ఆత్మీయులకు విలువైన కాను కలు అంద జేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** : అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. స్త్రీలకు పరిచయాలు, వ్యాప కాలు అధికమవుతాయి. **కన్య** : నిరుద్యోగులు ఇంట ర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహ కరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సా హం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోప కరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడ తాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగు తాయి. **మకరం** : మనసులో భయాందోళనలూ అను మానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి.










# జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి తేజ్ భరత్



విశాఖపట్నం: ఈ నెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి తేజ్ భరత్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గస్థాయి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, డిఇఒ, ఇంటర్మీడియెట్ బోర్డ్, ఎన్‌సిసి, యువజన సంక్షేమ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లకు ఎపిక్ కార్డులను ఇవ్వడం జరుగుతందన్నారు. అదే విధంగా ఎక్కువ సార్లు ఓటు హక్కును వినియోగించుకున్నవారిని స్వాతంత్ర్య సమర యోధులను, ఉత్తమ బిఎల్‌ఒలను, అధిక సంఖ్యలో ఓటర్లను నమోదుచేయించిన కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను సన్మానించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాలవారీగా అన్ని కళాశాలలోను విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విజేతలకు జిల్లాస్థాయి పోటీలను ఈ నెల 22వ తేదీన కృష్ణా కాలేజీలోను, రాష్ట్రస్థాయి పోటీలు విజయవాడలో 24వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు.

జాతీమ ఓటర్ల దినోత్సవంలో భాగంగా 25వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ అనంతరం ర్యాలీ ప్రారంభమవుతుందని అనంతరం ఉడా చిల్డ్రన్ థియేటర్లో సమావేశం జరుగుతుందన్నారు.

# పేదలకు ఆర్థిక సహాయం చంద్రబాబు లక్ష్యం : చినరాజప్ప

పెద్దాపురం: పేద ప్రజల వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం అవసరాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందచేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం పెద్దాపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, ప్రతినిధులతో అభివృద్ధి పనులు, ప్రగతి సమస్యలపై మంత్రి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో సామర్లకోట మండలం పండ్రవాడ గ్రామానికి చెందిన ఎల్లబోయిన లక్ష్మికి, వాసం శెట్టి కృష్ణవేణికి ఇరువురికి రూ. 25 వేలు చొప్పున రూ. 50 వేలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఎన్‌టిఆర్ ఉచిత వైద్యసేవలు ద్వారా పేదలకు వైద్య సేవలు అందించడమే కాకుండా ప్రమాదకరమైన వైద్యం ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి సహకారం అందచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. ప్రతి కుటుంబంలోను ప్రభుత్వ పరంగా లబ్ధిని చేకూర్చామని మంత్రి తెలిపారు. అనంతరం సమావేశంలో నాయకుల సమస్యలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ రవిచంద్ర, భీమేశ్వర స్వామి ఆలయం చైర్మన్ కంటేబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ బొడ్డు బంగారుబాబు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఫెడరల్ ఫ్రంట్' పై దేశం మంత్రుల విమర్శలు అర్ధరహితం - దూసర్లపూడి



అన్నవరం: తూ.గో.జిల్లా ఆంధ్ర ప్రయోజనాలను దగా చేసిన కాంగ్రెస్, బీజేపీ.లకు దూరంగా పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు యోచిస్తున్న ఫెడరల్ ఫ్రంట్‌పై వై ఎస్ ఆర్ సి పి అధినేత జగన్‌తో టి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ కలిసిన సమావేశంపై మంత్రులు యనమల రామక్రిష్ణుడు నిమ్మకాయల చినరాజప్ప కాకినాడలో జరిగిన ఎన్ టి ఆర్ వర్ధంతిసభల్లో ఓర్వలేని ఆరోపణలు గుప్పించారని ఆంధ్రా కె సి ఆర్ ఫౌండేషన్ కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఒక ప్రకటనలో వారి విమర్శలను ఖండించారు.

చంద్రబాబుకి రిటన్ గిఫ్ట్ ఇస్తానని కె సి ఆర్ ప్రకటించిన మూడువారాలకు ముగ్గురికీ మూడు గిఫ్టులు ఇస్తానని చంద్రబాబు పేర్కొనడంలోనే డొల్లతనం కనిపిస్తోందన్నారు. కేసీఆర్‌ని ఆదర్శంగా తీసుకున్నందునే ఫించనుదారులకు రెండు వేలు ఫెన్షన్ ఇవ్వాలన్న తెలివి తెలుగుదేశానికి వచ్చిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేపట్టిన రైతుభీమా, రైతుబంధు పధకాలు ఆంధ్రతో బాటుగా దేశవ్యాప్తంగా చేపట్టకుంటే ఏ రైతు కుటుంబం కూడా ఆదరించదని రమణరాజు అన్నారు. విభజనహామీలు అమలు కావాలంటే ప్రత్యేకహోదా రావాలంటే రానున్న ఎన్నికల్లో ఫెడరల్ ఫ్రంట్ మాత్రమే సాధ్యం చేయగలదన్న నమ్మకం ప్రజల్లో వుందన్నారు. ఆంధ్రాలో టిఆర్ ఎస్ పోటీ చేయదని కేవలం కేంద్రప్రభుత్వంలో కాంగ్రెస్, బి జె పి ఏతర ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటుకు మాత్రమే భాగ స్వామ్య పక్షాలను వేదిక మీదకు తెస్తున్న కృషి కేసీఆర్ దేనని పేర్కొన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండింట మూడువంతుల ఎమ్మెల్యే స్థానాలతో వైఎస్ జగన్ ఆంధ్రాలో ముఖ్యమంత్రి అవుతారని, వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ఆంధ్రాలో ఏర్పాటు చేయడమే చంద్రబాబు అందుకునే రిటర్న్ గిఫ్ట్ అని తెలుస్తున్న సమాచార ఇంటెలిజెన్స్ రిపోర్టులతో బేజారెత్తుతున్న దేశం నేతలు కె సి ఆర్ పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి శిరిగిరిశెట్టి సూర్యనారాయణ

## శ్రద్ధాంజలి ఘటించిన పలువురు



మాడుగుల: ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తి కీ॥శే॥ శిరిగిరిశెట్టి సూర్యనారాయణరావు అని పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు తమ తమ భిప్రాయాలను వ్యక్తంచేసారు. శనివారం గవరవీధిలో సూర్యనారాయణ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి సభలో పాల్గొన్నవారు ముందుగా ఆయన చిత్రపటం వద్ధ ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా (టి.సి.పి) పంచాయితీ వార్డు మెంబరుగా గ్రామ పంచాయితీ ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా కూడా ఆయన సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీలో ఎనలేని సేవలు అందించి ఆ పార్టీ బలోపేతం అయ్యేలా అప్పట్లో కృషి చేసారు. అలాగే ప్రజాప్రతినిధిగా కూడా ప్రజలకు, పార్టీలకు అతీతంగా పనిచేసి సౌమ్యుడుగా గుర్తింపు పొందిన సూర్యనారాయణ ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమైన విషయమని పలువురు విచారాన్ని వ్యక్తం చేసారు.అలాగే ఆయన చేసిన సేవలను కొనియాడారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, దంగేటి సూర్యారావు, పెరుమాళ్ల వెంకట్రావు, చింతా మూర్తి, కనిశెట్టి నగేష్, పల్లేల ప్రకాష్ , సమ్మంగి జగన్, పల్లేల రాము, వీర్ని సురేష్, గొల్లవిల్లి సంజీవి, సయ్యపురెడ్డి సత్తిబాబు, భీమరశెట్టి గంగాధర్, బొడ్డేడ ఆదినారాయణ, భీమరశెట్టి పైడి నాయుడు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు ఉన్నారు.

# పెద్దాపురం శాసనసభ తెలుగుదేశం అభ్యర్థిగా బొడ్డు?



పెద్దాపురం: 2019 సాధారణ ఎన్నికలకు పెద్దాపురం నియోజకవర్గం నుండి బొడ్డు భాస్కర రామారావు టిడిపి అభ్యర్థిగా పోటీలో ఉడటం ఖారారైనట్లు పట్టణంలో విస్తృతంగా ప్రచారం జరుగుచున్నది. ఇటీవల 6వ విడత జన్మభూమి ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి లోకేష్ పెద్దాపురం వచ్చినపుడు టిడిపి టికెట్ బొడ్డు భాస్కరరామారావుకే అన్న ప్రచారం జరిగింది. దానితో శాసనసభ ఎన్నికలలో బొడ్డు పోటీ చేయడం ఖాయమని తెలిసింది. తెలుగుదేశం పార్టీ పెట్టిననాటి నుండి ఎన్టీఆర్‌తో కలిసి ప్రయాణం చేయడం, శాసనసభ్యుడిగి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా పదవీబాధ్యతలు నిర్వహిం చడంతో టికెట్ ఖాయమని అభిమానులు హల్‌చల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెద్దాపురం నియోజక వర్గంలో క్షేత్రస్థాయిలో బొడ్డుకి బలమైన కార్యకర్తలు ఉండటం, నిత్యం వారితో సంప్రదింపులు చేయడంతో కార్యకర్తలు ప్రచారంతో ఒక్కసారిగా పెద్దాపురం పట్టణంలో సంచలనంగా మారింది.

# సిఫార్సులను అమలుచేయాలని ఆందోళన

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వ సొసైటీ కళాశాలల సంయుక్త కర్యాచరణ కమిటి పిలుపు మేరకు యానంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు నిరవధిక ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం 7వ వేతన సంఘ సిఫార్సులు అమలుచేసి 36 నెలలు కావస్తున్నా ఇంతవరకు సొసైటీ పరిధాలోని కళాశాలలకు అమలుచేయాలేదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తంచేశారు. కేవలం ఎనిమిది ప్రభుత్వ కళాశాలలకే అమలు చేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. తక్షణమే ఏడవ వేతనం సిఫార్సులను అమలుచేయాలని డిమాండ్‌తో కార్యాచరణ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ప్రారంభించింది. అందులో భాగంగా యానాం ఉద్యోగులు నిరసన తెలిపారు.

# 31న ఓటర్ల జాబితా ప్రకటన

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా నిర్వహించిన ఓటరు నమోదు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో 30 నియోజకవర్గాల ఓటర్ల జాబితాను ఈనెల 31న ప్రకటించనున్నట్లు పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వి. కందవేలు ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 21న జాబితాను ప్రకటించవలసి ఉందని ఎటువంటి తప్పులు లేని జాబితాను ప్రకటించడం కోసం నిశిత పరిశీలన చేసేందుకు 31న ప్రకటిస్తామన్నారు. ఓటర్ల జాబితాలు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారుల కార్యాలయాలు సహాయం రిజిస్ట్రేషన్ అధికార కార్యాలయాలలో ప్రజల పరిశీలనకు ఉంచుతామన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లోను జాబితాను పరిశీలించుకోవచ్చున్నారు.

# ఘనంగా సత్యదేవుని ప్రకారసేవ


అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధిలో శనివారం ప్రాకారసేవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్లను పల్లకీలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు పాల్గొన్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లను మెట్ల మార్గం ద్వారా కొండదిగువకు వచ్చి వెండి పల్లకీలో గ్రామోత్సం నిర్వహించారు.

# ప్రతి ఒక్కరు జీవిత భీమా పాలసీ కల్గి ఉండాలి

రావులపాలెం: ప్రతి ఒక్కరు జీవిత భీమా పాలసీ చేయించుకోవాలని స్థానిక జీవిత భీమా సంస్థ మేనేజరు పి. శ్యామలరావు అన్నారు. శనివారం రావులపాలెంలో జీవిత భీమా సంస్థ మేనేజరు, భీమా ఉద్యోగులు, ఏజంట్లు, డవలప్‌మెంటు ఆఫీసర్లు కలసి ప్రతి ఒక్కరు జీవిత భీమా పాలసీ కలిగి ఉండాలని, ఈ సందర్భముగా ఎల్ఐసి 62 వ వార్షికోత్సవం సందర్భముగా క్రొత్తగా ప్రవేశపెట్టిన ఎల్ఐసి పాలసీల గూర్చి, జీవన్‌శాంతి పాలసీగూర్చి స్థానికులకు వివరించారు. జీవిత భీమా కలిగి ఉండడం వల్ల ఆవశ్యకత, ప్రయోజనాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో డవలప్‌మెస్త్రంటు ఆఫీసరు మహాలక్ష్మి, కె.ఎస్.ఆర్. మూర్తి, ఎస్.వి.ఎస్.ఎన్. మూర్తి, సిబ్బంది ఈశ్వరరావు, మార్కండేశ్వరరావు, దుర్గారావు, డి. సురేష్ కుమార్, డి. శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, పవన్, వెంకటేష్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి షాపుకు తిరుగుతూ జీవిత భీమా ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

# కాట్రేనికోనలో బెలూన్స్ రాజకీయాలు పోటాపోటీగా బెలూన్స్ ఏర్పాటు







కాట్రేనికొన : కాట్రేనికోన మండలం లో బెలూన్స్ ఏర్పాటు చేస్తే తమకు ఓట్లు వస్తాయని అనుకున్నారేమో నాయకులు! కాట్రేనికోన, చెయ్యేరు గ్రామంలో బెలూన్‌లు ఏర్పాటు చేశారు. తమ పార్టీ గుర్తులు తమ ఫోటోలు ముద్రించి బెలూన్స్ ఆకాశంలో ఎగురవేశారు. ఒక పార్టీ నాయకులు ఎగురవేస్తే అదిచూసి మరోక పార్టీ నాయకులు బెలూన్ ఏర్పాటు చేశారు. చెయ్యేరు గ్రామంలో ముందుగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు బెలూన్ ఏర్పాటు చేశారు. తరువాత కాట్రేనికోన గేటు సెంటర్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు బెలూన్ ఏర్పాటు చేశారు. ఇవన్నీ చూసి జనసేన పార్టీ నాయకులు చెయ్యేరు గ్రామంలో బెలూన్ ఏర్పాటు చేశారు. ఈ ఆకాశంలో ఎగిరే బెలూన్స్ రాజకీయాలు మార్చాలేవని ప్రజలు చెబుతున్నారు.

నాయకులు ఇటువంటి ఆలోచనలు చేయకుండా ప్రజల గురించి ఆలోచించే పార్టీలకే పట్టం కడతామని మండలంలో పలువురు వాఖ్యనిస్తున్నారు. ఇప్ప టికైనా ఈ ప్రచార రాజకీయాలు మానుకోవాలని ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి నాయకులు ప్రయత్నాలు చేస్తే ఫలితం ఉంటుందని లేకపోతే ఇటువంటి ప్రచారాలకు, కుల రాజకీయాలకు బుద్ధి చెబుతారని పలువురు వాఖ్యనిస్తున్నారు.

# ప్రజల అభ్యున్నతే లక్ష్యం

తాళ్లరేవు: ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వైకాపా ముందుకు సాగుతుందని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చింతా అనురాధ తెలిపారు. కోరంగి పంచాయతీ పాత కోరంగి గ్రామంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ నవరత్నాల పథాకలపై అనురాధ, ముమ్మడివరం నియోజకవర్గ సమన్వయకర్త పొన్నాడ వెంకట సతీష్‌కుమార్లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామన్నారు. అనంతరం పాత కొరంగిలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసిసిబి జిల్లా ఉపాధ్యక్షుడు దున్నా జనార్థనరావు, వైకాపా మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, గుండు శ్రీనివాసరావు, పి. రత్నకుమారి, ఎన్. అబ్బాయి, దడాల రామకృష్ణ, డి. నాగేంద్రప్రసాద్, బి. రాజు బుచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టీస్ (న్యూఢిల్లీ) మహిళా విభాగం జాతీయ అధికార ప్రతినిధిగా మంచా నాగమల్లీశ్వరీ



విశాఖపట్నం: నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టీస్ (న్యూఢిల్లీ) మహిళా విభాగం జాతీయ అధికార ప్రతినిధిగా మంచా నాగమల్లీశ్వరీ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జాతీయ అధ్యక్షులు గురుదేవ్‌జీ నియామకపత్రాన్ని అందచేశారు. పార్లమెంట్‌లో మహిళా బిల్ వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొంతకాలంగా తాను సొంతంగా నెలకొల్పిన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తనను ఈ పదవికి ఎంపిక చేశారన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సంఘం అధినాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి తన వంతు కృషిచేస్తానన్నారు. గృహ హింస 498 చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని ఎస్సీఎస్టీ బిసీ మైనారిటీ మహిళలకు బాధితుల పక్షాన నిలిచి వారికి న్యాయం జరిగేందుకు న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మల్లీశ్వరిని బిజెపి నాయకులు పరుశురామరాజు, టిడిపి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు పుచ్చా విజయకుమార్, ఎన్ఎఫ్ఎస్‌జె ఎస్సీఎస్టీ విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి అయితా శివకుమార్ నేషనల్ ఒబిసి యూత్ ప్రెసిడెంట్ రాజుగౌడ్ వివిధ సంఘాల నాయకులు, ఇందిరా ప్రియదర్శిని, గౌశ్య, విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు.

# వీరవిల్లి అంబేద్కర్ విగ్రహ ధ్వంసం కేసులో ఆరుగురు అరెస్టు

మాడుగుల: మండలంలోని వీరవిల్లి అగ్రహారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ధ్వంసం చేసిన కేసులో ఇదే గ్రామానికి చెందిన సయ్యపురెడ్డి హరి, సయ్యపురెడ్డి రాజా, సయ్యపురెడ్డి మనోహర్, పల్లేల శివ, దొండా రాజేష్, వెలుగుల సన్యాశిరావు అనే నిందుతులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చోడవరం కోర్టులో హాజరుపర్చగా, వీరికి 15 రోజులు రిమాండ్ విధించగా విశాఖ సెంట్రల్ జైలుకి తరలించామని, ఎస్సై ఆర్. ధనుంజయ్ శనివారం విలేకరులకు తెలిపారు. విచారణ జరిపి ప్రజలతో నిజ నిర్ధారణ జరిపిన పిదప ఈ ఆరుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వివరించారు.

# సమాజ మూఢాచారాలపై దాడి చేసిన విప్లవ కవి వేమన



రావులపాలెం : విశ్వదాబిరామ వినురవేమ అనే పదాన్ని వినని భారతీయుడు ఉండడు అనడంలో అతిశయోక్తి లేదని శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. రావులపాలెం శ్రీ వేమన కల్చరల్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు గొలుగూరి సత్యనారాయణరెడ్డి (పెద్దబ్బులు) ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోతంశెట్టి రామిరెడ్డి పార్కు వద్ద వేమన విగ్రహానికి శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి డి.సి.ఎమ్మెస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ, దేవస్థాన కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సామాజిక స్పృహతో ప్రజల కొరకు ప్రజల భాషలో పద్యాలు వ్రాసిన అభ్యుదయ కవి వేమన అని, ప్రజల్లో పేరుకుపోయిన అజ్ఞానాన్ని ఆక్షేపించి విజ్ఞానం వైపు వెలుగుబాట చూసిన మహెూన్నతుడన్నారు. ప్రజాకవి వేమన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, సమాజంలో అనాదిగా పాతుకుపోయిన సాంఘిక దురాచారాలపై ఆయన తన పద్యమనే ఆయుధాన్ని సంధించాడని ఆయన అన్నారు. వేమన పరమ లేకికుడైన ప్రజా కవి అని, సుమారు 180 ఏళ్ళ క్రితం వేమనను వెలుగులోకి తెచ్చిన బ్రౌన్ దొర అభినందనీయుడని సామాజిక స్పృహ కలిగిన వేమనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, వేమన సూక్తులు భావితరాలైన విద్యార్థులకు దిక్సూచిగా నిలిచి వారి జీవితాలకు సన్మార్గంగా నిలుస్తాయని, సమాజంలో జరుగుతున్న మూఢాచారాలను రూపు మాపేందుకు హేతువు ఆయుధంగా చేసుకొని దాడి చేసిన విప్లవ కవి వేమన అని, మానవ జీవితంలోని ప్రతి సమస్యపైన స్పందించిన కవితా మహుడని జగ్గిరెడ్డి అన్నారు. గొలుగూరి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వేమన పరమ లేకికుడైన ప్రజా కవిఅని, సామాజిక స్పృహతో ప్రజల కొరకు ప్రజల భాషలో పద్యాలు వ్రాసిన అభ్యుదయ కవి వేమన అని కొనియాడారు. ప్రజల్లో పేరుకుపోయిన అజ్ఞానాన్ని ఆక్షేపించి విజ్ఞానం వైపు వెలుగుబాట చూసిన మహెూన్నతుడన్నారు. నాటి ఆయన పద్యాలు నేటికి ఆణిముత్యాలేనన్నారు. వేమన సూక్తులు భావితరాలైన విద్యార్థులకు దిక్సూచిగా నిలిచి వారి జీవితాలకు సన్మార్గంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన ముగ్గులు, వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందజేసారు. చిన్నం వేణురెడ్డి, వెలగల చంద్రశేఖరరెడ్డిలు విందు ఏర్పాటు చేయగా, వేలాది మంది వృద్ధులకు, వికలాంగులకు అక్షర సినిమాస్ తాడి నాగ మోహనరెడ్డి దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసారు. కర్రి వీర్రెడ్డి మెమెంటోలు అందజేసారు. అనంతరం ప్రముఖ మిమిక్రి ఆర్టిస్ట్, సినీ నటుడు శివారెడ్డి ప్రోగ్రామ్, మ్యూజికల్ ఆర్కెస్ట్రా చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, బిజెపి నాయకులు తమనంపూడి రామకృష్ణారెడ్డి, జనసేన నాయకులు బండారు శ్రీనివాసరావు, సినీ హీరో శ్రీకృష్ణుడు, సినీ నటులు కోట శంకర్రావు, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, సత్తి రామకృష్ణారెడ్డి, కర్రి సుబ్బారెడ్డి, నందం వీర వెంకట సత్యనారాయణ, మన్యం పర్వత వర్ధనరావు, పడాల పాపిరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, కర్రి నాగిరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, వెలగల శ్రీనివాసరెడ్డి, గుత్తుల పట్టాభిమారావు, కొవ్వూరి జగన్నాథరెడ్డి, కర్రి త్రినాధరెడ్డి, టి.వి. కృష్ణారెడ్డి, కర్రి అశోక్‌రెడ్డి, గొలుగూరి మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేయండి : జిల్లా కలెక్టర్




విజయనగరం: సాధారణ ఎన్నికలకు (2019) సంబంధించి ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎం.జవహర్‌లాల్ ఆదేశించారు. కలక్టరేట్‌లో ఆయన ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళిక పక్కాగా తయారుచేసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచిం చారు. జిల్లా భౌతిక, నైసర్గిక స్వరూపం, ఆర్థిక, సామాజిక పరిస్థితులు, పార్లమెంటరీ, శాసనసభ నియోజవర్గాల వివరాలు, పరిపాలనా యంత్రాంగం, ఆర్.ఓ, ఎ.ఇ.ఆర్.ఓ,సెక్టోరల్ అధికారులు, జోన్‌లు, రూట్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు, పోలింగ్ సిబ్బంది, పోలీసు వినియోగం, వాహనాలు, ఎన్నికల సామాగ్రి తదితర వివరాలతో పూర్తిస్థాయి ప్రణాళిక అందజేయాలని వివరించారు. ఈ సమావేశంలో జె.సి., కె.వెంకటరమణారెడ్డి, జె.సి-2 జె.సీతారామారావు, డిఆర్ఓ జె.వెంకటరావు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ఎం.గణపతిరావు, సాల్మన్‌రాజు, మనోరమ, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూ ట్యూబ్ ఛానళ్లకు నోటీసులు




హైదరాబాద్ : షర్మిల కేసులో దూకుడు పెంచిన పోలీసులు. యూ ట్యూబ్ ఛానళ్లకు నోటీసులు పంపిన సైబర్ క్రైమ్ పోలీసులు. వీడియోల కింద కామెంట్లు పెట్టిన వారికి తిప్పలు తప్పవు. కామెంట్స్ చేసిన వారి వివరాలను సేకరించే పనిలో పోలీసులు. షర్మిల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం 15మందికి నోటీసులు పంపిన సైబర్ క్రైమ్ పోలీసులు

కామెంట్లు పెట్టిన వారి వివరాలను సేకరిస్తున్న పోలీసులు

సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోదరి షర్మిల ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సోషల్ మీడియాతో పాటూ యూ ట్యూట్ ఛానల్స్‌లో అసత్య ప్రచారం చేసిన వారిని గుర్తించారు. ముఖ్యంగా 60 వీడియోలను సేకరించి.. బాధ్యులపై చర్యలు ప్రారంభించారు. దాదాపు 15మందిని గుర్తించి.. వారిలో ఐదుగుర్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అనంతరం వీరికి సీఆర్పీసీ 41 (ఏ) కింద నోటీసులు జారీ చేశారు.

ఈ ఐదుగురితో పాటూ మరికొందరికి నోటీసులు పంపి ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వీడియోలు, ఆడియోలను తయారు చేసిన వారి వివరాలపై ఆరా తీస్తున్నారు. వీడియో పోస్ట్ చేసిన వారితో పాటు ఈ కామెంట్స్ చేసిన వ్యక్తులు కూడా నిందితులుగా చేర్చి చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. యూట్యూబ్‌లోని వీడియోల కింద కామెంట్లు చేసే వారి పేరు మినహా మిగిలిన వివరాలు ఉండవు.. అందుకే ఈ వివరాలు యూట్యూబ్ నిర్వాహకుల దగ్గర నుంచి తీసుకునే పనిలో ఉన్నారు.

వీడియోలో కింద కామెంట్స్ పెట్టిన వారి ఐడీలను గుర్తిస్తున్న సైబర్ క్రైమ్ పోలీసులు.. వారి లాగిన్, ఐపీ వివరాలు కోసం యూట్యూబ్‌కు లేఖలు రాస్తున్నారు. చాలా మంది యూట్యూబ్ ఛానెళ్ల యజమానులు పోలీసు విచారణకు హాజరుకాకుండా.. తమ ఛానెల్‌లో ఉద్యోగుల్ని పంపిస్తున్నారు. ఛానెల్ యజమానులు వస్తే పూర్తి వివరాలు తెలుస్తాయని.. వారే విచారణకు రావాలంటూ పోలీసులు ఆదేశించారు.

# జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రారంభం


నర్సారావుపేటలో అధునాతన జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

అమరావతి : సుమారు 3 కోట్ల వ్యయంతో నరసరావుపేటలో అధునాతన జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించుకోవడం జరిగింది. కె.ఈ గారిని అడిగిన వెంటనే దీనిని మంజూరు చేయడం జరిగింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఇది నరసరావుపేట పట్టణానికి నూతన వనరు, వసతి. సీఎం చంద్రబాబు, మంత్రులు నరసరావుపేట, సత్తెనపల్లి అభివృద్ధికి చేయూత నివ్వడం జరుగుతుంది. నరసరావుపేట నియోజకవర్గంలో వెయ్యి కోట్లకు పైగా అభివృద్ధి జరిగింది. నియోజక వర్గంలో అన్ని కులాలకు సమానమైన అభివృద్ధి చేయడం జరిగింది.

గతంలో రౌడీ రాజ్యంగా ఉన్న నరసరావుపేట నేడు ప్రశాంతంగా ఉంది. చుక్కల భూములకు వీలైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుంది. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించు కోవడం సంతోషంగా ఉంది. దీనిని నిర్మించేటప్పుడు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ శాఖ కీలక భూమిక పోషిస్తుంది. మాకు ఉన్న టార్గెట్ అధిగమించడం జరిగింది. రిజిస్ట్రేషన్ శాఖ మొత్తం ఆన్ లైన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ శాఖలో తెచ్చిన మార్పులతో అవార్డులు వచ్చాయి. మీకు సరైన స్పందన లేకపోతే కాల్ సెంటర్ నెంబర్ కి ఫోన్ చేయవచ్చు. మనల్ని ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన తెలంగాణ సీఎంతో జగన్ చేతులు కలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కెసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన వ్యక్తి జగన్. లోటు బడ్జెట్లో ఉన్నా... రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అడ్డుపడుతున్నారు.

తిరుపతి వెంకటేశ్వరుని సాక్షిగా హమీ ఇచ్చిన మోడీ రాష్ట్రానికి చేసింది శూన్యం. ఇచ్చిన హమీలను నెలవేర్చలేదు కాబట్టే బయటకు వచ్చి పోరాడుతున్నాం. జగన్ ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధికి కలసి నడవాలి. పోలవరం, అమరావతి నిర్మాణాలకు నిత్యం అడ్డంకులు సృష్టించబడుతున్నాయి. గోద్రా అలర్లలో మోడీకి వ్యతిరేకంగా మాట్లాడారు కాబట్టే చంద్రబాబు పై మోడి కోపం. కేంద్రం చేయూతనివ్వకపోయినా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని మోడీ అడ్డుకుంటున్నారు. ఎన్టీయార్ అడుగుజాడల్లో నడిచిన చంద్రబాబు ఎవ్వరికి భయపడరూ. ఎన్టీఆర్ రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానం కల్పించారు. త్వరలో మహిళలకు స్మార్ట్ ఫోన్ లు ఇవ్వడం జరుగుతుంది.

అన్ని హంగులతో రిజిస్ట్రేషన్ కార్యాలయం బాగుంది. టెక్నాలజీ సాయంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఎన్టీయార్ దగ్గర, చంద్రబాబు దగ్గర పాఠాలు నేర్చుకున్న వ్యక్తి కేసిఆర్. కేసిఆర్ సభ్యతతో మాట్లాడాలి. అన్నదమ్ములుగా విడిపోయిన మనపై ఇలా మాట్లాడడం కరెక్ట్ కాదూ. 16వేల కోట్లు అప్పుల్లో ఉన్న సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారు.

రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు. రాష్ట్రంలో 54 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంది. ఎన్టీయార్ దయ వల్ల నేడు ఈ స్థాయిలో ఉన్నాం. మరోసారి ఈ ప్రభుత్వం అధికారంలోకి రావాలి.

# వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ




విశాఖపట్నం : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మన ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటల నుండి మాధవధాక వుడా కాలనీ సెంట్రల్ పార్క్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సనపల చంద్రమౌళి (రాష్ట్ర కార్యదశి) 39వ వార్డు ప్రెసిడెంట్ పి.సునీత ; దమయంతి (సిటీ సెక్రెటరీ) ; రమేష్ రెడ్డి ; కె.చిట్టి తల్లి ; ఇష్క్ ; పి.అప్పారావు ; పైడి శ్రీను మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ ఓటూ విలువైనదే!

## విజయనగరం జిల్లా కలెక్టర్

విజయనగరం: ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటూ విలువైనదేనని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎం.జవహర్‌లాల్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలక్టరేట్‌లో నిర్వహించిన ఓటరు అవగాహనా ఫోరంలో ఆయన మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ నాటికి 18 ఏళ్ళు నిండిన అర్హతగల ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు నిరంతర ప్రక్రియగా కొనాగుతుందని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో అవకాశాన్ని బట్టి పుర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీతో ఓటు హక్కు సద్వినియోగపర్చుకోవాలని కోరారు8. ఫోరంకు హాజరైన అందరూ నోడల్ అధికారులుగా వ్యవహరించాలని, ఆయా శాఖాధికారులు ఫోరం చైర్మన్‌గా కొంతమంది సిబ్బంది కార్యనిర్వాహక సభ్యులుగా ప్రతి కారాలయంలో ఓటరు అవగాహనా ఫోరంగా ఏర్పడి వారి సిబ్బందితో పాటు ఇతరులను చైతన్యసర్చాలని ఆదేశించారు. జాతీయ పార్టీ, గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీలు ఒక కేటగిరిగా, రిజిస్టర్ కాబడి గుర్తింపు పొందని పార్టీలు రెండవ కేటగారిగా , స్వతంత్ర అభ్యర్థులు మూడవ కేటగిరిగా విభజించి డమ్మీ పార్టీలు, డమ్మీ అభ్యర్థులతో అక్షర క్రమంలో బ్యాలెట్ తయారీ విధానాన్ని చేయించారు. అదే విధంగా ఎన్నికల ఓటరు నమోదు, ఎన్నికలకు సంబంధించిన క్విజ్ నిర్వహించారు.

ఈ నెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటరు దినోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.సి.-2 జె.సీతారామారావు, పరిపాలనాధికారి కె.చిన్నారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం



విజయనగరం : రైల్వే స్టేషన్ సమీపంలో గల గాడీ ఖానా పరిసరాలలో గుర్తు తెలియని మృత దేహంలభ్యం అయినట్లుగా విజయనగరం 1వ పట్టణ సి.ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. మృతిని వయస్సు సుమారు 50సంవత్సరాలు ఉంటాయని, చామనచాయ రంగు, ఎత్తు సుమారు 5 అడుగులు ఉంటుందని, తెలుపు రంగుపుల్‌హేండ్స్ షర్టు ధరించి ఉన్నాడని తెలియ పరిచారు. శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచినట్లు, దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు జరుగుతోందని సి.ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. మృతిని వివరాలు, ఆచూకి తెలిసిన సమాచారాన్ని 9121109419, 08922-226444 గల ఫోన్ నెంబర్లకు తెలియజేయాల్సిందిగా కోరారు.

# చంద్రబాబుతో తాము కలిస్తే తప్పా : వీహెచ్

హైదరాబాద్: బడుగు, బలహీన వర్గాల వ్యక్తిని సీఎల్పీ నేతగా నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీకి ఆ పార్టీ నేత వీ హనుమంతరావు కృతజ్ఞతలు

తెలిపారు. దళితుడిని సీఎం చేస్తానని సీఎం కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. ఓంటేరు ప్రతాప్‌రెడ్డికి చాలా ప్రాధాన్యత ఇచ్చామని ఆయన తెలిపారు. ఆయారాం, గయారాంలకు జిల్లా అధ్యక్ష పదవులు ఇవ్వొద్దని, పార్టీ మారుతున్న నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ కోసం లేఖ ఇచ్చిన సీఎం చంద్రబాబుతో తాము కలిస్తే తప్పా అని ప్రశ్నించారు. తెలంగాణను అడ్డుకున్న జగన్ దగ్గరకు టీఆర్ఎస్ నేతలు ఎలా వెళ్తారని వీహెచ్ నిలదీశారు.

# పాండ్య, రాహుల్‌లపై సస్పెన్షన్‌ను ఎత్తివేయండి!

*పాలకుల కమిటీని కోరిన బీసీసీఐ అధ్యక్షుడు*




న్యూదిల్లీ: టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య, క్రికెటర్ రాహుల్‌లపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని బీసీసీఐ అధ్యక్షుడు సీకే ఖన్నా పాలకుల కమిటీకి లేఖ రాశారు. పాండ్య, రాహుల్ వివాదంపై పదిరోజుల్లో ప్రత్యేక జనరల్ సమావేశం జరపడానికి ఆయన నిరాకరించారు.

సుప్రీం కోర్టు ఈ వివాదాన్ని స్వీకరించి అంబుడ్స్‌మన్‌ను ఏర్పాటు చేసేవరకు ఈ విషయంలో ఎలాంటి సమావేశాలు జరపలేం. పాండ్య, రాహుల్ పొరపాటు చేశారు.వారిద్దరినీ ఇప్పటికే సస్పెండ్ చేశారు. దీనిపై వారు క్షమాపణలు కూడా కోరారు. విచారణ పెండింగ్‌లో ఉన్నప్పటికీ వారిద్దరినీ ఇండియన్ జట్టులోకి తీసుకోవాలి. దీంతోపాటు మరికొన్ని రోజుల్లో న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లకూ వారిని అనుమతించాలి అంటూ పాలకుల కమిటీ ఉన్నతాధికారులకు ఖన్నా లేఖ రాశారు.

కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న షోలో పాండ్య, రాహుల్ చేసిన వ్యాఖ్యలపై వీరిద్దరినీ సస్పెండ్ చేశారు. ఈ కారణంగా ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు ఇద్దరూ దూరమయ్యారు. అయితే ఈ ఇద్దరి భవితవ్యాన్ని తేల్చడానికి అంబుడ్స్‌మెన్‌ను నియమించాలంటూ పాలకుల కమిటీ సుప్రీం కోర్టును కోరింది.

# లాలూకు రెగ్యులర్ బెయిల్



న్యూఢిల్లీ: ఐఆర్‌సీటీసీ కుంభకోణం కేసులో ఆర్జేడీ అధినేత, మాజీ రైల్వే శాఖ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు సీబీఐ స్పెషల్ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తు, అంతే మొత్తానికి ఒక ష్యూరిటీ ఇవ్వాలని సీబీఐ ప్రత్యేక జడ్జి అరుణ్ భరద్వాజ్ ఆదేశించారు. ఈ కేసులో లాలూకు ఇప్పటికే తాత్కాలిక బెయిల్ మంజూరు కాగా, తక్కిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ మంజూరైంది.

లాలూ కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పూరి, రాంచీలోని రెండు ఐఆర్‌సీటీసీ హోటళ్ల మెయింటెనెన్స్‌ను ఒక ప్రైవేటు కంపెనీకి అప్పగించడంలో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు ప్రాసిక్యూషన్ ఆరోపిస్తోంది. తొలుత ఐఆర్‌సీటీసీకి వాటిని అప్పగించి మెయింటెనెన్స్ సబ్ లీజ్‌ను సుజాతా హోట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇచ్చినట్టు ప్రాసిక్యూషన్ నివేదిక పేర్కొంది. ఈ కేసులో లాలూ, ఆయన భార్య ర్రబీదేవి, కుమారుడు తేజస్వి, తదితరులకు రెగ్యులర్ బెయిల్ విజ్ఞప్తిని ఢిల్లీ హైకోర్టుకు ఇచ్చిన సమాధానంలో ఈసీ వ్యతిరేకించింది.

# జర్నలిస్టుల హౌసింగ్‌కు 12 ఎకరాలు

## - ఏపీడబ్ల్యూజెఎఫ్ డైరీ ఆవిష్కరణ - మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టుల హౌసింగ్‌కు కొమ్మాది, మధురవాడల్లో సుమారు 12ఎకరాలు కేటాయించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. శనివారం ఉదయం ఇసుకతోటలోని మంత్రి తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్-2019 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులకు త్రిబెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ఇప్పటికే అధికారులకు తగు సూచనలు చేశామని, సుమారు 1300మంది జర్నలిస్టులు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. అందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఏపీడబ్ల్యూజెఎఫ్-2019డైరీని సమగ్ర సమాచారంతో రూపొందించడం ముదావహమన్నారు. ఈ డైరీ ప్రతీ జర్నలిస్టుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏపీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు తక్షణమే త్రిబెడ్‌రూం ఇళ్లను నిర్మించాలని కోరారు. ఎన్నికల నాటికి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీడబ్ల్యూజెఎఫ్ నగర శాఖ అధ్యక్షులు పి. నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉపయోగపడే రీతిలో డైరీని ముద్రించినట్లు తెలిపారు. డైరీని ఆవిష్కరించిన మంత్రి గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వుడా మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్.ఎ.రహమాన్, ఏపీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షులు పి. నారాయణ్, కార్యదర్శి ఎస్. అనురాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, కోశాధికారి ఎ. సాంబశివరావు, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు విరోతి ఈశ్వరరావు ఇతర ప్రతినిధులు జి. శివప్రసాద్, ఎన్. రామకృష్ణ, టి. బంటయ్య, జి. శ్రీనివాసరావు, ఎం. కిరణ్, ఎం.ఎ.ఎన్. పాత్రుడు, బొప్పన రమేష్, పెనుమత్స శ్రీహరిరాజు, కృష్ణవేణి, చాగంటి శివరాం, బి. శివ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పెద్దాపురం నుంచే పోటీ చేస్తా

**పోటీచేయడం లేదన్న వదంతుల్ని నమ్మొద్దన్న హోమంత్రి**

కాకినాడ: వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ పెద్దాపురం నుంచే పోటీ చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి చినరాజప్ప స్పష్టంచేశారు. పెద్దపురం నుంచి తాను పోటీ చేయడంలేదన్న వదంతుల్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో తాను తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం నియోజకవర్గాన్ని రూ.1000 కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఈ నెల 22న తెదేపా నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్టు చినరాజప్ప తెలిపారు.

# జివిఎంసి నిధులతో రోడ్ల విస్తరణ

## పొట్టి శ్రీరాములు పార్కు, కల్వర్టులు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు



భీమునిపట్నం: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం భీమిలి జోన్ పరిధిలో భీమిలి బీచ్ రోడ్డులో జీవియంసి నిధులు 4 కోట్ల 79 లక్షలతో రోడ్లు విస్తరణ, కల్వర్టు, కాలవలు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం భీమిలి సాగర తీరాన జీవియంసి నిధులు 32 లక్షలతో నిర్మించ తలపెట్టిన పొట్టి శ్రీరాములు పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన సాగర తీర అందాలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు, బీచ్ పార్క్ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమంలో మత్యకారులకు సబ్సిడీపై మట్టా దాసుకు యూనిట్ విలువ 5 లక్షలు, సబ్సిడి 75%, యూనిట్ పేరుః ఫైబర్ బోటు, వల, ఇంజన్,. వాసుపల్లి నరేష్‌కు యూనిట్ విలువ 4 లక్షలు, సబ్సిడి 50% యూనిట్ పేరుః ఫైబర్ బోటు, వల, ఇంజన్, గూడుపు కృష్ణకు యూనిట్ విలువ 4.40 లక్షలు, సబ్సిడి 90%, యూనిట్ పేరు: టాటా ఎసి (ఎస్.సి. కేటగిరీలో) శనివారం ముగ్గురు లబ్ధిదారులకు 13 లక్షల 40వేల రూపాయలు విలువగల యూనిట్లను అందజేసారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ విజయ్ బాబు, జీ.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణ ,భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్, డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పుడు, ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణం, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్ , పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కాళ్ల నగేష్ కుమార్ , జెడ్పీటీసీ సభ్యులు దామోదర రావు , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, కార్యదర్శి దొడ్డి పద్మావతి, మరియు స్థానిక నాయకులు కాసరపు నాగరాజు, సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు, కొక్కిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# గీతం వైద్యకళాశాలలో వైద్య ఆరోగ్య ప్రదర్శన



సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆస్పత్రి మరియు గీతం వైద్య కళాశాల ఆధ్వర్యంలో సాధారణ ప్రజలకు, కళాశాలల విద్యార్థులకు మానవ శరీరం, ఆరోగ్య జీవనంపై అవగాహన కలిగించడానికి ఈనెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ' వైద్య ఆరోగ్య ప్రదర్శన ' నిర్వహిస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామ ప్రసాద్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.జయప్రకాశ్ బాబు తెలిపారు.

జనవరి 27వ తేదీ వరకు 'ఆరోగ్య యుటోపియా' పేరిట ఏర్పాటయ్యే ఈ ప్రదర్శనను ఉదయం 9 గంటల నుంచి సాయింత్రం 4 గంటల మద్యలో ఆసక్తి గల వారు తిలకించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులలో వైద్య విద్యపై శాస్త్రీయ అవగాహన కలిగించడానికి వీలుగా మానవ శరీరంలోని అస్తిపంజరం, గుండె, కాలేయం వంటి భాగాలను వైద్యకళాశాలలోని విభాగాలలో ప్రదర్శనగా ఉంచుతున్నామని పేర్కొన్నారు. నమూనా జంతు సంరక్షణ శాల, సెల్ఫీ విత్ హర్ట్ వంటి ఆకర్షణలతో పాటు అత్యవసర సమయంలో ప్రాధిమిక చికిత్స జరిపే పద్దతులు, గుండె సంబంధ వ్యాధుల గుర్తించ గలిగే స్కోర్ విధానం, కాన్సర్‌ని ముందుగా గుర్తించే పద్దతులు, ఫోల్డ్ మైక్రోస్కోప్, చేతుల శుభ్రత వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేస్తామన్నారు

సందర్శకుల కోసం త్రిడి యానిమేషన్‌లో వివిధ ఆపరేషన్లను చేసే విధానం, డిఎన్ఎ కణ విభజన ప్రక్రియ జరిగే తీరును, అల్ట్రాసౌండ్, సిటిస్కాన్, ఎక్సరే మిషన్ పరికరాల ప్రదర్శన, ఐసియు చికిత్సా విధానంలో వెంటిలేటర్ల ఉపయోగించడం వంటివి తెలియజేస్తామని వెల్లడించారు.

ఈ 'వైద్య ఆరోగ్య ప్రదర్శనకు హజరయ్యేవారు పోషక ఆహర ప్రాధాన్యతను తెలుసుకునే విధంగా నిపుణులు సూచనలు అందిస్తారని అలాగే రక్తపోటు, ఎముకలలో ఖనిజ సాంద్రత, కండరాల బలం, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, రక్తపు గ్రూపుల గూర్చి తెలుసుకోవచ్చునన్నారు. శరీర బరువు (బిఎమ్ఐ), అరచేతిపై సూక్ష్మ క్రిములను ప్రత్యక్షంగా చూసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. శరీరానికి వచ్చే వివిధ వ్యాధులకు గల కారణాలను గూర్చి తెలియజేస్తామన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ వైద్య ఆరోగ్య ప్రదర్శనను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చారిత్రాత్మకంగా సంగీత కళాశాల శత జయంతి ఉత్సవాలు

- ఉత్సవ నిర్వహణపై సమీక్ష
- వాయిద్య రూపాలతో శోభాయాత్ర
- సంగీత, నృత్యాలపై విద్యార్థులకు పోటీలు
- మంత్రి సుజయ కృష్ణ రంగారావు



విజయనగరం: వచ్చేనెల 3 నుంచి 5వ తేదీ వరకు జరిగే మహారాజా ప్రభుత్వ సంగీత ,నృత్య కళాశాల శత జయంతి ఉత్సవాలు చారిత్రాత్మక ప్రాముఖ్యత ఉండే విధంగా ఏర్పాట్లు చేయ్యాలని రాష్ట్ర భూగర్భ, గనుల శాఖా మంత్రి ఆర్.వి. సుజయ్ కృష్ణ రంగారావు ఆదేశించారు. శనివారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ నిర్వహణపై సమీక్షించారు. శత జయంతి ఉత్సవాల్లో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. అతిధులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రారంభం రోజు ఉదయం శోభాయాత్రలో వాయిద్య రూపాల్లో గల శకటాలు, కళాకారుల ద్వారా ప్రదర్శన ఘనంగా జరగా లన్నారు. సుమారు 3 వేల మంది పూర్వ విద్యార్థులు పాల్గొనే విధంగా అందరికీ భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక సంచిక ఆవిష్కరించాలని కళాకారుల ప్రదర్శన, పోస్టర్లు, బేనర్లు అతికించి విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. కళాశాల మరమ్మతులకు సంబంధించి పనులు ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. కళాశాల ముందు రోడ్లు పనులు త్వరితగతిని పూర్తికావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు సంగీత, నృత్యాలపై పోటీలు నిర్వహించాలని విద్యార్థులకు బహుమతులు, ధృవపత్రాలు ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ ముగింపు ఉత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేయనున్నారని, తగిన సెక్యూరిటీ, బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆవరణంతా పూలతో అలంకరించాలన్నారు. ఈ సందర్భంగా వెబ్‌సెట్‌ను ప్రారంభించారు. ఇందులో కళాశాల చరిత్ర, నిర్వహిస్తున్న కోర్సులు, అధ్యాపకులు, ప్రముఖుల పూర్వం... ప్రస్తుత విద్యార్థుల వివరాలను పొందుపర్చాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.జవహర్‌లాల్, ఎమ్మెల్యే మీసాలగీత, జె.సి., వెంకటరమణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు బొద్దుల నరశింగరావు, డిఆర్ఓ వెంకటరావు, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే

# ఉద్యోగం హుళక్కే!

## తగు చర్య నిమిత్తం యాజమాన్యాలకు ఫిర్యాదు నగర పోలీసు కమిషనర్

విశాఖ క్రైంః నగర పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లలో పట్టుబడితే ఇప్పటి వరకు చలానాలు రాసి తగిన రశీదు కట్టించుకునే వారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో గాని లేదా సదరు కార్యాలయంలో గాని కౌన్సెలింగ్ నిర్వహించే వారు. ఆ సమావేశాలకు తల్లిదండ్రులను పిలిచే వారు. తదనంతరం మళ్లీ మళ్లీ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేవారు. ప్రస్తుతం శిక్షలు కఠినంగా అమలు చేయాలి అనే ఉద్దేశంతోనూ, మద్యం తాగి వాహనాన్ని నడిపేవారిలో చైతన్యం నింపేందుకు గాను హెచ్చరికలు జారీ చేస్తూ ఎవరైనా పట్టుబడితే వారికి ఇచ్చిన కౌన్సిలింగ్‌ను, వారి ట్రాఫిక్ ఉల్లంఘన వివరాలను మరియు వారికి పడిన శిక్షను సంబంధించిన ఉద్యోగస్తుని పేరు మరియు ఎంప్లాయ్ ఐడితో సహా వారు పని చేస్తున్న సంస్థలకు మరియు వారి పై అధికారులకు నోటీసు రూపంలో తెలియజేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున సదరు సంస్థలు వారి ఉద్యోగులను ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించకుండా చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించుటలో తోడ్పడతారని పేర్కొన్నారు.

## అద్భుతః.. అదరహో..

# అరకు బెలూన్ ఫెస్టివల్

- ఫెస్టివల్‌లో పాల్గొన్న 15 దేశాలు.. 21 బెలూన్లు
- అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన అరకు కాఫీ
- నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి









అరకు వేలిః ఆంధ్రా ఊటి అరకు లోయలో నిర్వహిస్తున్న బెలూన్ ఫెస్టివల్ 2019 అద్భుతంగా ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి అన్నారు. శనివారం అరకు బెలూన్ ఫెస్టివల్ రెండవ రోజున బెలూన్ ఉత్సవంలో చిన్నారులతో సహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆర్గానిక్ కాఫీ ఉత్పత్తుల్లో అరకు కాఫీ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెలూన్ ఫెస్టివల్‌లో 15 దేశాలకు చెందిన 21 బెలూన్లు ఎగురుతున్నాయన్నారు. చిన్నప్పుడు అరకు వేలి సందర్శించానని, ఇప్పుడు మళ్లీ బెలూన్ ఫెస్టివల్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం బెలూన్ నెం. 3 లోపలికి ఎక్కి గగనతలంలో విహరించారు.

# మలేసియా టోర్నీలో సైనా పరాజయం



కౌలాలంపూర్: మలేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్‌లో స్పెయిన్‌కు చెందిన కరోలినా మారీన్ చేతిలో 16-21, 13-21తో సైనా ఓటమిపాలైంది. 40 నిమిషాల పాటు సాగిన ఈ గేమ్‌లో ప్రపంచ ఛాంపియన్ కరోలినా మారీన్ ఆధిపత్యాన్ని సైనా ఎదుర్కోలేకపోయింది.

తొలి గేమ్‌లో ఒక దశలో 9-9తో మారీన్‌తో సమంగా ఉన్న సైనా.. ఆ తర్వాత తేలిపోయింది. 16-21తో సైనా తొలి గేమ్‌ను కోల్పోయింది. రెండో గేమ్‌లోనూ మారీన్ తన ఆధిపత్యాన్ని కొనసాగించడంతో సైనాకు ఓటమి తప్పలేదు.

ఈ మ్యాచ్‌కు ముందు కరోలినా మారీన్‌తో సైనా 10 సార్లు తలపడగా.. చెరో ఐదుసార్లు విజయం సాధించారు. తాజాగా మారీన్ ఆ సంఖ్యను ఆరుకు పెంచుకుంది.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com